ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

Ph:8368102842
నాశా క్లినిక్
డా.భానుప్రకాష్ MBBS
సంప్రదించు వేళలు: ఉ.7.30 నుంచి 8.30 వరకు
సా.4 గం.నుంచి రాత్రి.8.30 వరకు
డా.నిహారిక BHMS
సంప్రదించు వేళలు:
ఉ.9 గం. నుంచి సా.5 గం. వరకు
Ph:9704461510
మా మెడికల్స్
ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఓ.డి.చెరువు

సంపుటి-1 | సంచిక - 221 | శనివారం 16 మే 2026 | పేజీలు -8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

దేశరక్షణలో పుట్టపర్తి
కొత్త అధ్యాయం

- ఆధునిక యుద్ధ విమానాల తయారీ కేంద్రానికి శంకుస్థాపన..
- రూ.15 వేల కోట్ల పెట్టుబడులతో భారీ రక్షణ ప్రాజెక్టు...భారీ ఉద్యోగాలు..
- డ్రోన్ తయారీ, రక్షణ పరిశ్రమల విస్తరణకు కొత్త అవకాశాలు..
- వ్యవసాయం నుంచి యుద్ధరంగం వరకు డ్రోన్ల వినియోగం ...
- సిఎం చంద్రబాబునాయుడు వెల్లడి...

పుట్టపర్తి (తెలుగోడు), మే 5 :

భగవాన్ శ్రీ సత్యసాయి నిలయమైన పుట్టపర్తి భక్తి, సేవలోనే కాదు.. దేశ రక్షణ రంగంలో కూడా నూతన అధ్యాయంగా నిలవనుందని సిఎం చంద్రబాబు అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకంగా భావిస్తున్న ఆధునిక మధ్యతరహా యుద్ధ విమానాల సమీకరణ, విమాన పరీక్షల ప్రాజెక్టుకు శుక్రవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంయుక్తంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనికి అనుబంధంగా ఉన్న వ్యూహాత్మక రక్షణ పరిశ్రమల ప్రాజెక్టుల శిలాఫలకాలను కూడా వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంతో పుట్టపర్తి దేశ రక్షణ పటంలో కీలక కేంద్రంగా అవతరించనుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పుట్టపర్తి ఆధ్యాత్మికతకు మాత్రమే కాకుండా దేశ రక్షణ శక్తికి కూడా ప్రతీకగా నిలవబోతుందని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ప్రపంచ శాంతికి మార్గదర్శకంగా నిలిచాయని, ఇప్పుడు అదే పుట్టపర్తి దేశ భద్రతను బలోపేతం చేసే కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని అన్నారు. ఆధునిక స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ, సమీకరణ, పరీక్షల కోసం ఏర్పాటు అవుతున్న ఈ ప్రాజెక్టు స్వయం సమృద్ధి భారత లక్ష్యానికి ఎంతో దోహదపడుతుందని వివరించారు. భారత రక్షణ రంగాన్ని ఆధునీకరించడంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలితాలిస్తున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్వదేశీ సాంకేతికత ఆధారంగా రక్షణ వ్యవస్థలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. ఇటీవలి యుద్ధ పరిస్థితుల్లో భారత సామర్థ్యాన్ని ప్రపంచం గమనించిందని, దేశీయంగా తయారైన డ్రోన్లు కీలక పాత్ర పోషించాయని 2లో

యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ
గేమ్ ఛేంజర్

- రూ.480 కోట్లతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రారంభం..
- రూ.15,803 కోట్లతో ఏఎంసీఏ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడి..
- పుట్టపర్తి - కోడూరు రోడ్డులో 130 ఎకరాల విస్తీర్ణంలో రక్షణ పరిశ్రమ ఏర్పాటు..
- ఆయుధ ఉత్పత్తిలో స్వావలంబన దిశగా భారత్ ..
- కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్..

పుట్టపర్తి (తెలుగోడు), మే 5 :

యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేమ్ ఛేంజర్‌గా మారిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యానించారు. ఆధునిక యుద్ధ విధానాల్లో డ్రోన్ సాంకేతికత కీలకంగా మారుతోందని, భవిష్యత్తులో రక్షణ రంగంలో దీని వినియోగం మరింత పెరగబోతుందని పేర్కొన్నారు. డ్రోన్ టెక్నాలజీ కేవలం రక్షణ రంగానికే పరిమితం 2లో

కాపు రైతులపై దాడులు
దారుణం

- ఆడా మగా తేడా లేకుండా అక్రమ కేసులు..
- పాల డెయిరీ వ్యవహారాలపై అనుమానాలు ..
- వెంటనే కేసులు ఎత్తివేసి మద్దతు ధర కల్పించాలని పేర్ని నాని డిమాండ్..

గుంటూరు (తెలుగోడు), మే 5 :

మామిళ్లపల్లిలో మొక్కజొన్న రైతులపై కావాలనే దాడులు చేయించారని, తర్వాత వారిపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పేరిట తప్పుడు కేసులు నమోదు చేశారని గుంటూరులో శుక్రవారం మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆరోపించారు. రైతులను భయపెట్టేందుకు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ముప్పై ఏళ్లుగా జెండా మోసినకాపులపైనే ఇప్పుడు కక్ష సాధింపు చర్యలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడా మగా తేడా లేకుండా రైతులను వేధించడం దారుణమన్నారు. కొందరు పోలీసులు కూడా పరిస్థితి చూసి బాధపడుతున్నారన్నారు. పాల డెయిరీ వ్యవహారాలపై కూడా తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. గేదె పాలతో ఆవు నెయ్యి ఎలా తయారవుతుందో ప్రజలకు చెప్పాలని 2లో

పెట్రోల్, డీజిల్ ధరలు
పెంచేసారు

- లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు 2లో
- ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం

భగ్గుమన్న
కాంగ్రెస్

- ఇక సైకిలే దిక్కన్న అఖిలేశ్ యాదవ్ 2లో
- ప్రధాని మోడీపై తీవ్ర విమర్శలు

వచ్చే ఏడాది
నీట్ ఆన్‌లైన్

- లీకేజీని అరికట్టేందుకు చర్యలు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- జూన్ 21న నీట్ రీఎగ్జామ్ 2లో

నీట్ పరీక్ష
కొత్త షెడ్యూల్

- జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు
- వివరాలు వెల్లడించిన ఎన్‌టిఎ

న్యూ ఢిల్లీ (తెలుగోడు), మే 15 :

ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి 2లో

యూఏఈలో మోదీకి రక్షణగా
యుద్ధ విమానాలు

- అబుదాబీ విమానాశ్రయంలో స్వయంగా స్వాగతం పలికిన యూఏఈ అధ్యక్షుడు..
- గల్ఫ్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక చర్చలు, ఒప్పందాలు..

అబుదాబీ (తెలుగోడు), మే 15 :

యూఏఈ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీకి అక్కడ అరుదైన గౌరవ స్వాగతం లభించింది. దేశ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ స్వయంగా అబుదాబీ విమానాశ్రయానికి చేరుకుని ప్రధాని మోదీకి సాదర స్వాగతం పలికారు. ప్రధాని ప్రయాణిస్తున్న విమానం యూఏఈ గగనతలంలోకి ప్రవేశించిన వెంటనే రక్షణ కోసం యుద్ధ విమానాలను పంపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విమానాశ్రయంలో దిగిన అనంతరం ప్రధాని మోదీకి సైనిక గౌరవ వందనం నిర్వహించారు. గల్ఫ్ 2లో

ఆత్మహత్యలు కావు
వ్యవస్థచేసినహత్యలు

- నీట్ విద్యార్థుల ఆత్మహత్యపై ఆందోళన...
- ప్రభుత్వం ఎప్పుడు కళ్లు తెరుస్తుందని రాహుల్ ప్రశ్న...
- 2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు..

న్యూ ఢిల్లీ (తెలుగోడు), మే 15 :

నీట్ పరీక్షల రద్దుతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులవి వ్యవస్థలు చేసిన హత్యలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆరోపించారు. 2లో

కేరళకు ముందస్తుగానే
నైరుతి రాక

- 26న కేరళ తీరాన్ని తాకుతాయన్న ఐఎండి

న్యూఢిల్లీ (తెలుగోడు), మే 15 :

ఈయేడు రుతుపవనాలు కాస్తా ముందుగానే రానున్నాయి. ఈ మేరకు దేశ ప్రజలకు వాతావరణ విభాగంచల్లని కబురు వినిపించింది. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి 2లో

యూనివర్సిటీల్లో 1,523
ఫ్యాకల్టీ పోస్టులు

- 19 యూనివర్సిటీలు, ఆర్జీయూకేటీ వర్సిటీల్లో అధ్యాపక పోస్టులు భర్తీ..
- ఉన్నత విద్యారంగం బలోపేతానికి చర్యలు..
- విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ వెల్లడి...

అమరావతి (తెలుగోడు), మే 15 :

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం మరో ముందడుగు వేస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. రాష్ట్రంలోని 19 యూనివర్సిటీలు, ఆర్జీయూకేటీ వర్సిటీల్లో 1,523 ఫ్యాకల్టీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఆయన వివరించారు. అందుకు సంబంధించిన నియామకాల నోటిఫికేషన్ ఈ రోజు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు 1,020.. అసోసియేట్ ప్రొఫెసర్లు 334 పోస్టులు.. ప్రొఫెసర్లు 63, లెక్చరర్లు 104 సహా 279 బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు వివరించారు. ఈ నియామకాల్లో 2లో

రక్షణ, సాంకేతిక రంగాల్లో
ఓ మైలురాయి

- దేశ స్వావలంబన దిశగా దూసుకెళ్తున్న మోడీ..
- రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని సహకారం కీలకం...
- ప్రధాని మోదీకి, కేంద్రానికి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపిన డిప్యూటీ సీఎం..

అమరావతి (తెలుగోడు), మే 15 :

శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో భారీ రక్షణ ప్రాజెక్టుకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.15,803 కోట్ల పెట్టుబడితో యుద్ధ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటుకానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగ అవకాశాలు కల్పించబడనున్నాయి. 650 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు కానున్న ఈ కేంద్రంలో యుద్ధ విమానాల సమీకరణ, పరీక్షలతో పాటు రక్షణ రంగానికి సంబంధించిన అనుబంధ పరిశ్రమలు కూడా 2లో

పరాన్నజీవులు, బొద్దింకల్లా
వ్యవస్థపై దాడి

- సీనియర్ హోదా పిటిషన్‌పై తీవ్ర వ్యాఖ్యలు..
- కొందరు నిరుద్యోగ యువతపై అభ్యంతరకర పోలిక...
- సామాజిక మాధ్యమ పోస్టులపై సిజెఐ ఆగ్రహం..

న్యూ ఢిల్లీ (తెలుగోడు), మే 15 :

సీనియర్ న్యాయవాది హోదా కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా దేశ అత్యున్నత న్యాయస్థానంలో తీవ్ర వ్యాఖ్యలు చోటుచేసుకున్నాయి. వ్యవస్థపై దాడి చేస్తున్న కొందరు పరాన్నజీవులు, బొద్దింకల్లా వ్యవహరిస్తున్నారని ప్రధాన న్యాయమూర్తి మండిపడ్డారు. మీడియా, సామాజిక మాధ్యమాలు, ఆర్టీఐ వేదికల ద్వారా వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటున్న కొందరిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సీనియర్ న్యాయవాది హోదా అనేది కోర్టు ప్రసాదించే గౌరవమని, పిటిషన్ల ద్వారా సాధించుకునే విషయం కాదని స్పష్టం చేశారు. పిటిషనర్ సామాజిక 2లో

కాపు రైతులపై దాడులు దారుణం

(మొదటి పేజీ (తరువాయి)

ప్రశ్నించారు. పాల సేకరణ, నెయ్యి సరఫరా వ్యవహారాల్లో పారదర్శకత లేదని విమర్శించారు.రైతుల నుంచి తక్కువ ధరకు మొక్కజొన్న కొనుగోలు చేసి ఎక్కువ ధర చూపిస్తున్నారంటూ ఆరోపించారు. రైతుల కష్టాలను లాభాల కోసం ఉపయోగించుకుంటున్నారని మండిపడ్డారు.
డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్పై కూడా విమర్శలు గుప్పించారు. కాపుల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు అదే వర్గంపై దాడులు జరుగుతున్నా స్పందించడం లేదన్నారు. కాపుల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు.ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు.

రక్షణ సాంకేతిక రంగాల్లో ఓ మైలు రాయి

(మొదటి పేజీ (తరువాయి)

స్థాపించనున్నారు. డ్రోన్, ఆధునిక సాంకేతిక రంగాల్లో కూడా పెట్టుబడులు రానున్నాయని అధికారులు తెలిపారు.ఈ ప్రాజెక్టుతో రాష్ట్రం రక్షణ, అంతరిక్ష, ఆధునిక సాంకేతిక రంగాల్లో కీలక కేంద్రంగా ఎదుగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. దేశాన్ని స్వావలంబన దిశగా తీసుకెళ్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం కీలకమని చెప్పారు.రాష్ట్రాన్ని పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం దోహదపడుతోందని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు ద్వారా యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

యూఏఈలో మోదీకి రక్షణగా యుద్ధ విమానాలు

(మొదటి పేజీ (తరువాయి)

ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ప్రపంచవ్యాప్తంగా ఇంధన రంగంపై ప్రభావం చూపుతున్న తరుణంలో ఈ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా ఇరు దేశాలు పలు కీలక అంశాలపై అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. యూఏఈపై జరిగిన దాడులను ప్రధాని మోదీ ఖండిస్తూ భారత్ ఎల్లప్పుడూ యూఏఈకి అండగా ఉంటుందని తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో అక్కడి భారతీయులను కుటుంబ సభ్యుల్లా చూసుకున్న యూఏఈ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలకు చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కారం కనుగొనాలని భారత్ అభిప్రాయమని ప్రధాని స్పష్టం చేశారు. యూఏఈ పర్యటన అనంతరం ప్రధాని యూరప్ దేశాల పర్యటనకు బయల్దేరనున్నారు.

కేరళకు ముందస్తుగానే నైరుతి రాక

(మొదటి పేజీ (తరువాయి)

రుతుపవనాలు మే 26న కేరళను తాకనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. కానీ ఈసారి ఐదు రోజుల ముందే కేరళను తాకే అవకాశం ఉన్నట్లు ఐఎండీ శుక్రవారం వెల్లడించింది. భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈసారి ఎల్‌నినో భయాలు ఉన్నాయి. తూర్పు, మధ్య పసిఫిక్ మహా సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పుల నేపథ్యంలో ఎల్‌నినో ప్రారంభమైందని ఇప్పటికే ఇన్‌కాయిస్ ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ వరకు తటస్థ పరిస్థితులు ఉండగా తాజాగా ఎల్‌నినోగా మారిందని వెల్లడించింది. ప్రస్తుత మే నుంచి 2027 జనవరి వరకు ఈ పరిస్థితులు కొనసాగుతాయని తెలిపింది. రుతుపవనాలు మొదటి దశలో అంటే జూన్ నుంచి జులై ప్రారంభంలో స్థిరమైన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు అంచనా వేశాయి. అయితే ఆగస్టు, సెప్టెంబర్‌లలో ఎల్‌నినో బలపడి, దేశవ్యాప్తంగా వర్షపాతంపై ప్రభావం చూపొచ్చని పేర్కొన్నాయి.

పరాన్నజీవులు, బొద్దింకల్లా వ్యవస్థపై దాడి

(మొదటి పేజీ (తరువాయి)

మాధ్యమాల్లో చేసిన పోస్టులు, వాడిన భాషను తాము గమనిస్తున్నామని తెలిపారు. వ్యవస్థపై దాడి చేస్తున్న వారితో చేతులు కలపాలనుకుంటున్నారా అంటూ సూటిగా ప్రశ్నించారు. హైకోర్టు సీనియర్ హోదా ఇచ్చినా, ప్రవర్తన సరైన విధంగా లేకపోతే దానిని పక్కనపెడతామని కూడా హెచ్చరించారు. కొందరి లా డిగ్రీల ప్రామాణికతపై అనుమానాలు ఉన్నాయని, దీనిపై సీబీఐ విచారణకు తగిన కేసు కోసం చూస్తున్నామని పేర్కొన్నారు. ఓట్ల రాజకీయాలకే పరిమితమైన బార్ కౌన్సిల్ ఈ అంశాలపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.కోర్టు వ్యాఖ్యల అనంతరం పిటిషనర్ క్షమాపణ కోరుతూ తన పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు అనుమతి అభ్యర్థించారు. దీనికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది.

పుట్టపర్తితో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు

వచ్చే ఏడాది నీట్ ఆన్‌లైన్ పరీక్ష

లీకేజీని అరికట్టేందుకు చర్యలు ... కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

న్యూ ఢిల్లీ (తెలుగోడు), మే 15 :

నీట్ పేపర్ లీక్ వ్యవహారం సంచలనం సృష్టించింది. దాంతో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసి, మళ్లీ జూన్ 21న ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. జూన్ 21న నీట్ రీఎగ్జామ్ తేదీ ఖరారైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై విచారణకు ఆదేశించాం. ఇప్పటికే ఈ కేసును సీబీఐ విచారిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. వారు నష్టపోకూడదనే పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నాం అని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండేలా చూడటమే మా మొదటి లక్ష్యం. పరీక్ష పారదర్శకంగా నిర్వహించడమే మా ప్రధాన కర్తవ్యం. ఏటా కోటి మందికి ఎన్టీఏ పరీక్షలు నిర్వహిస్తోంది. పేపర్ ఎలా లీక్ అయింది.. ఎవరి నుంచి ఎక్కడికి వెళ్లిందన్న పూర్తి వివరాలు పూర్తి బహిర్గతమవుతాయి. ఈసారి ఎలాంటి పరిస్థితుల్లోనూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసుకుంటాం.

రీటెస్ట్ కోసం విద్యార్థులు నచ్చిన నగరాన్ని ఎంచుకోవడానికి వారం రోజులు గడువు ఇస్తున్నాం. జూన్ 14న అడ్మిట్ కార్డులు విడుదల చేస్తాం. నీట్ కోసం మళ్లీ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోన్న వార్తలు చూసి విద్యార్థులు ఆందోళన చెందొద్దని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేసారు

లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు... ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం

న్యూ ఢిల్లీ (తెలుగోడు), మే 15 :

ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమురు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం గమనార్హం. కాగా.. ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: ఢిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: ఢిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

భగ్గుమన్న కాంగ్రెస్

ఇక సైకిలే దిక్కన్న అఖిలేశ్ యాదవ్

ప్రధాని మోడీపై తీవ్ర విమర్శలు

న్యూ ఢిల్లీ (తెలుగోడు), మే 15 :

పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.3 చొప్పున పెంచుతూ ఆయిల్ కంపెనీలు కీలక నిర్ణయం తీసుకోవడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు చేసింది. 'ద్రవ్యోల్బణ వ్యక్తి మోదీ. ఈరోజు మరోసారి ప్రజలపై కొరడా ఝుళిపించారు' అంటూ కాంగ్రెస్ తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు చేసింది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరల పెంపును ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలకు ముడిపెట్టింది. ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ తన వసూళ్లు ప్రారంభించారంటూ ఆరోపించింది. ఎన్నికల తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయన్నది ఊహించినదే అంటూ తృణమూల్ కాంగ్రెస్ దుయ్యబట్టింది. ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్‌పై విలువ ఆధారిత పన్ను తగ్గిస్తుందా అంటూ పశ్చిమబెంగాల్‌లో కొత్తగా కొలువుదీరిన భాజపా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్రం ఇంధన ధరలు పెంచడంపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ వ్యంగ్యంగా స్పందించారు. 'మీరు ముందుకుసాగాలంటే.. సైకిల్ ఒక్కటే ఆప్షన్' అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దీనికి సైకిల్ తొక్కుతూ ఉన్న క్యారికేచర్‌ను పంచుకున్నారు. 'సైకిల్ పైనే ప్రయాణం కొనసాగిస్తామని

ఇదివరకే చెప్పాం' అని దానికి ఆయన క్యాప్షన్ పెట్టారు. కాగా.. సమాజ్‌వాదీ పార్టీ గుర్తు సైకిల్ కావడం గమనార్హం. ఇక, పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. దీంతో ప్రభుత్వరంగ చమురు కంపెనీలపై ఆర్థిక ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. ఈక్రమంలోనే లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి.

చేప మందు పంపిణీకి అగర్వాల్ సమాజ్ చేయూత

తెలంగాణ అగర్వాల్ సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేంద్ర గోయల్ ..

హైదరాబాద్ (తెలుగోడు), ఏప్రిల్ 15 :

చేప మందు పంపిణీకి తెలంగాణ అగర్వాల్ సమాజ్ చేయూత అందించనుంది. హైదరాబాద్‌లో బత్తిని సోదరులు ఇచ్చే ప్రసిద్ధ చేప మందు పంపిణీ ప్రతి ఏటా మృగశిర కార్తె రోజున ప్రారంభమవుతుందని తెలంగాణ అగర్వాల్ సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేంద్ర గోయల్ వెల్లడించారు. తమ సమాజ్ సభ్యులు స్వచ్ఛందంగా ఇందులో పాల్గొంటారని చెప్పారు. చేప ప్రసాదం పంపిణీ కోసం శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అగర్వాల్ సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేంద్ర గోయల్, శ్వాసకోశ వ్యాధులు, ముఖ్యంగా ఆస్తమా నివారణకు ఈ మందును వేలాది మంది ప్రజలు తీసుకుంటారన్నారు. జూన్ 8 , 9 తేదీల్లో హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ఉదయం 8:30 గంటలకు ప్రారంభమై, మరుసటి రోజు రాత్రి వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని వివరించారు. భక్తుల సౌకర్యార్థం దాదాపు 32 నుండి 34 ప్రత్యేక కౌంటర్లు, 40కి పైగా క్యూలైన్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో పంపిణీ కేంద్రం వద్దే చేప పిల్లలను విక్రయిస్తారని, పంపిణీ ప్రాంతంలో వెటర్నరీ వైద్యులు, మత్స్యశాఖ నిపుణులు పర్యవేక్షణలో ఉంటారని వివరించారు. ఈ సమావేశంలో మున్నలాల్ అగర్వాల్, చైర్మన్ , సలహాదారు సురేష్ అగర్వాల్, గోపాల్ మోర్, ఉపాధ్యక్షుడు సీఏ హరిగోవింద్ ప్రసాద్, కార్యదర్శి సీమా జైన్, కోశాధికారి సీఏ రాంగోపాల్ అగర్వాల్, మాజీ అధ్యక్షులు ఆర్.ఎన్.గుప్తా, మాజీ అధ్యక్షులు సురేష్ సింఘాల్, బత్తిని కుటుంబం నుంచి బత్తిని అమర్ నాథ్ గౌడ్, గౌరీ శంకర్ గౌడ్ , చంద్ర శేఖర్ గౌడ్ , షావ శంకర్ గౌడ్, సంతోష్ గౌడ్, అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ 8న చేప ప్రసాదం పంపిణీకి ప్రభుత్వం సిద్ధం : ప్రతి ఏటా మృగశిర కార్తె రోజున బత్తిన సోదరుల కుటుంబం అందించే చేప ప్రసాదానికి దేశవ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉంది. ఆస్తమా, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు ఈ ప్రసాదం కోసం వేల సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివస్తారు. ఈ ఏడాది జూన్ 8వ తేదీన నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఈ పంపిణీ కార్యక్రమం ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పంపిణీ సమయం, క్యూలైన్ల నిర్వహణపై అధికారులు ఇప్పటికే ఒక స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేశారు.

1.25 లక్షల చేప పిల్లలు సిద్ధం ..

ఈ కార్యక్రమం కోసం మత్స్యశాఖ ద్వారా సుమారు 1.25 లక్షల చేప పిల్లలను అందుబాటులో ఉంచుతున్నట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అవసరమైతే ఈ సంఖ్యను మరింత పెంచేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ చేప పిల్లలను భక్తులకు సరఫరా చేసే క్రమంలో ఎక్కడా జాప్యం జరగకుండా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. పంపిణీ జరిగే ప్రాంతంలో వెటర్నరీ వైద్యులు, మత్స్యశాఖ నిపుణులు నిరంతరం పర్యవేక్షిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోనున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వివిధ ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. పోలీస్, ట్రాఫిక్ విభాగం పార్కింగ్ , భద్రతను పర్యవేక్షించగా, జీహెచ్ఎంసీ పారిశుధ్య పనులను, రెవెన్యూ, ఆర్ అండ్ బీ విభాగాలు వసతి కల్పనను చూసుకోనున్నాయి. ఎండ ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున చలువ పందిళ్లు, తాగునీటి సౌకర్యం, అత్యవసర వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. భక్తుల రద్దీని బట్టి అదనపు బస్సులు, మెట్రో సర్వీసులను నడిపేలా రవాణా శాఖ ఏర్పాట్లు చేస్తోంది.

యూనివర్సిటీల్లో 1523 ఫ్యాకల్టీ పోస్టులు

(మొదటి పేజీ (తరువాయి)

కాంట్రాక్ట్ ఫ్యాకల్టీకి అదనపు వెయిటేజ్ వర్తింప చేస్తామని లోకేశ్ తెలిపారు. మే 18వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఇది ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగం బలోపేతానికి మరో ముందడుగు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 4,343 పోస్టులకు గాను ప్రస్తుతం 972 మంది మాత్రమే సేవలు అందిస్తున్నారని ఆయన సోదాహరణగా వివరించారు. అకడమిక్ ఎక్సలెన్స్, రీసెర్చ్, ఇన్నోవేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎన్ఏఏసీ, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల లక్ష్యంగా ఈ నియామకాలు చేపడుతున్నట్లు చెప్పారు. పారదర్శక, ప్రతిభ ఆధారంగా ఈ నియామక ప్రక్రియ చేపడతామని వివరించారు. వివరాలను వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులకు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. మరిన్ని వివరాలు అందులోనే ఉంటాయని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. యువత భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశమిదేనని ఆయన అభివర్ణించారు. సమయ పాలనతో ఈ నియామకాలు పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ తన ఎక్స్ ఖాతా వేదికగా వివరాలను వెల్లడించారు.

దేశ రక్షణలో పుట్టపర్తి కొత్త అధ్యాయం

(మొదటి పేజీ (తరువాయి)

వెల్లడించారు. ఆ డ్రోన్లలో కొన్ని ఆంధ్రప్రదేశ్‌లోనే తయారై పరీక్షలు పూర్తి చేసుకున్నాయని తెలిపారు. రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 7,500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని సీఎం చెప్పారు. యుద్ధ విమానాల సమీకరణతో పాటు ఫైట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందని అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు ప్రతిపాదన వచ్చిన కేవలం 36 రోజుల్లోనే అన్ని అనుమతులు మంజూరు చేసి శంకుస్థాపన దశకు తీసుకురావడం రాష్ట్ర ప్రభుత్వ చురుకుదనానికి నిదర్శనమని పేర్కొన్నారు.రక్షణ రంగానికి సంబంధించిన మరిన్ని పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇప్పటికే డ్రోన్ తయారీ కేంద్రాలు, వ్యూహాత్మక పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. భవిష్యత్ యుద్ధాల్లో డ్రోన్ల వినియోగం మరింత పెరుగుతుందని, వ్యవసాయం నుంచి భద్రతా రంగం వరకు వాటి అవసరం విస్తరిస్తోందని చెప్పారు. కర్నూలు జిల్లాలో ప్రత్యేక డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి భారీ స్థాయిలో ఉత్పత్తి చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు.ఆంధ్రప్రదేశ్‌ను దేశ రక్షణ, అంతరిక్ష, నౌకాదళ శక్తుల సమాహారంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శ్రీహరికోట అంతరిక్ష శక్తికి కేంద్రంగా, నాగాయలంక క్షిపణి శక్తికి కేంద్రంగా, పుట్టపర్తి రక్షణ శక్తికి కేంద్రంగా, విశాఖ నౌకాదళ శక్తిగా దేశానికి అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ నాలుగు ప్రాంతాలు భవిష్యత్‌లో దేశ భద్రతకు కీలక మద్దతు అందిస్తాయని అన్నారు.రాయలసీమ అభివృద్ధిపైనా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఒకప్పుడు రత్నాల సీమగా పేరుగాంచిన ఈ ప్రాంతం కాలక్రమేణా కరవుతో ఇబ్బందులు ఎదుర్కొందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల ద్వారా పరిస్థితిని మార్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఎకరాకు నీరు అందించే లక్ష్యంతో కార్యాచరణ కొనసాగుతోందని, పరిశ్రమలకు కూడా అవసరమైన నీటి వసతులు కల్పిస్తున్నామని వివరించారు.రాయలసీమను ఉద్యానవన పంటల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు లక్ష కోట్ల రూపాయలతో ప్రణాళికలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. పరిశ్రమలు, సాగునీరు, రక్షణ ప్రాజెక్టులు కలిసి ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. పుట్టపర్తిలో ప్రారంభమైన ఈ రక్షణ ప్రాజెక్టు రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని రాజకీయ, పారిశ్రామిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి..

యుద్ధరంగంలో డ్రోన్ టెక్నాలజీ గేం ఛేంజర్

(మొదటి పేజీ (తరువాయి)

కాకుండా ఆర్థిక, వ్యవసాయ శాఖల్లో కూడా కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.
ఈ రోజు శుక్రవారం పుట్టపర్తిలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పుట్టపర్తిలో ఏర్పాటు చేయనున్న యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టును రూ.15,803 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్లు వెల్లడించారు. అలాగే ఏపీలో రూ.480 కోట్లతో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ప్రారంభిస్తున్నామని ప్రకటించారు.పుట్టపర్తి – కోడూరు రోడ్డులోని 130 ఎకరాల విస్తీర్ణంలో ఈ డిఫెన్స్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతికతతో ఈ పరిశ్రమను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు రావడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా మాట్లాడిన రాజ్‌నాథ్‌సింగ్ ఆయుధ ఉత్పత్తిలో స్వావలంబన దిశగా భారత్ అధ్యయనం చేస్తోందని తెలిపారు. రక్షణ శాఖలో సంపూర్ణ స్వావలంబన సాధించడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉద్ఘాటించారు. విదేశాలపై ఆధారపడకుండా దేశంలోనే ఆయుధాలు, రక్షణ పరికరాల తయారీకి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.గత పదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రక్షణ రంగంలో ప్రైవేట్ సంస్థలకు కూడా అవకాశాలు కల్పించడం ద్వారా దేశీయ ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్టులు కీలకంగా మారనున్నాయని చెప్పారు.డ్రోన్ హబ్‌గా కర్నూలును అభివృద్ధి చేయనున్నట్లు రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రభుత్వం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించిందన్నారు. భవిష్యత్తులో డ్రోన్ తయారీ, పరిశోధన, సాంకేతిక అభివృద్ధికి కర్నూలు కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్

(మొదటి పేజీ (తరువాయి)

అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష–యూజీని (నీట్–యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. అయితే, ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు కొన్నిచోట్ల లీకయ్యాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నాటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా.. రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా.. అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలొచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ప్రశ్నపత్రం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం.

ఆత్మహత్యలు కావు... వ్యవస్థ చేసిన హత్యలు

(మొదటి పేజీ (తరువాయి)

సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అలాగే ఉనిజీలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారని అన్నారు. 2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగుచూశాయని ఆయన ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. ప్రత్యేకంగా నీట్, ఏఐపీఎంటీ మరియు ఇతర వైద్య ప్రవేశ పరీక్షల్లోనే 15 కుంభకోణాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యవహారాల్లో బాధ్యులైన అధికారులు, మంత్రులు రాజీనామా చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. కొందరిని తొలగించినట్లు చూపించి, తిరిగి ఉన్నత పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు. మోసానికి సహకరించే వారికి బహుమతులు లభిస్తుండగా, పరీక్షలు రాసే పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు అంటూ కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోడీని ఉద్దేశించి, మీలో జవాబుదారీతనం మేల్కొనడానికి ఇంకా ఎంతమంది హృతిక్‌లు కావాలని ప్రశ్నించారు. విద్యార్థుల బాధ తన బాధ అని, వారి భవిష్యత్తును దోచుకున్న వారు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎంత కాలం పట్టినా సరే, ఎవరినీ వదిలిపెట్టం. ఈ యుద్ధాన్ని మనం కలిసి పోరాడదాం.. మనం గెలుస్తాం అంటూ ధైర్యాన్ని ఇచ్చారు.

తాడిపత్రిలో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన యాడికి మే హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు

'మే ఐ హెల్ప్ యూ' ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధురాలికి అంత్యక్రియలు

యాడికి (తెలుగోడు), మే 15 :
ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ, సేవయే పరమావధిగా దూసుకుపోతున్న యాడికి కి చెందిన 'మే ఐ హెల్ప్ యూ' ఫౌండేషన్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకుంది. తాడిపత్రి పట్టణంలో గత కొంతకాలంగా ఒంటరిగా నివసిస్తున్న సఫారే నాగరత్న (71) అనారోగ్యంతో మరణించగా, ఆమెకు బంధువులెవరూ లేని స్థితిలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులే ముందుండి అంత్యక్రియలు నిర్వహించారు. స్వకులసాళి ఏపీ ప్రెసిడెంట్ కమలే నగేష్ సమాచారం మేరకు యాడికి నుంచి తాడిపత్రికి చేరుకున్న ఫౌండేషన్ సభ్యులు చందగాని ధ్రువనారాయణ, సాకరే శంకరప్ప, పల్లా శ్రీరంగ, టి. లక్ష్మీకాంతమ్మ వృద్ధురాలి భౌతికకాయానికి హిందూ సాంప్రదాయబద్ధంగా అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు.
కవలం అంత్యక్రియలే కాకుండా, 'మే ఐ హెల్ప్ యూ' ఫౌండేషన్ సమాజంలోని వివిధ వర్గాలకు విస్తృతమైన సేవలు అందిస్తోంది. అత్యవసర స్థితిలో ఉన్న రోగులకు, గర్భిణీలకు రక్తం అవసరమైనప్పుడు ఫౌండేషన్ సభ్యులు స్వయంగా ఆసుపత్రులకు వెళ్లి రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ, పేద విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో వారికి అవసరమైన నోట్ పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రిని ఉచితంగా అందజేస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ నిరంతరం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఎవరూ లేని అనాథలు మరణించినప్పుడు, వారికి గౌరవప్రదమైన వీడ్కోలు పలికేందుకు దహన సంస్కారాల వంటి కార్యక్రమాలను కూడా శాస్త్రోక్తంగా నిర్వహిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ప్రతిఫలం ఆశించకుండా సమాజ శ్రేయస్సు కోసమే పనిచేస్తున్న ఈ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులను తాడిపత్రి, యాడికి ప్రాంతాల ప్రజలు కొనియాడుతున్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీ మంజునాథ స్వామి. మాస శివరాత్రి పూజలో పాల్గొన్న భక్తులు

శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో మాసశివరాత్రి ప్రత్యేక పూజలు

స్వామివారికి పంచామృత, రుద్రాభిషేకం.. భక్తులకు అన్నప్రసాద వితరణ...

బెళగుప్ప (తెలుగోడు), మే 15 :
బెళుగుప్పలో కొలువైన ధర్మస్థలం శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో శుక్రవారం మాస శివరాత్రి పురస్కరించుకొని అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయమే స్వామివారికి పంచామృత, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం భక్తులు ఆలయానికి చేరుకొని, స్వామివారి కి పంచామృతాభిషేకం, శ్రీ గౌరీ దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకుని మాసశివరాత్రి సందర్భంగా మహా శివపురాణం చదివి తీర్థప్రసాదాలు పొందారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.

మానవత్వం పరిమళించిన వేళ..

అనాథ మహిళ దహన సంస్కారాలకు నగదు వితరణ

తాడిపత్రి (తెలుగోడు), మే 15 :
స్వంత బంధువులు కూడా దూరమవుతున్న ఈ రోజుల్లో, పరాయి వారి అంత్యక్రియల బాధ్యత తీసుకోవడం నిజమైన మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తూ, మానవత్వం పరిమళించిన అరుదైన సేవా కార్యక్రమం తాడిపత్రి ప్రజల హృదయాలను హత్తుకునేలా చేసింది. ఈ సేవా కార్యక్రమం తాడిపత్రి పట్టణంలో మానవత్వానికి ఒక కొత్త నిర్వచనాన్ని అందించడమే కాకుండా, సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందించే దిశగా, ఒక ఆదర్శంగా నిలిచింది. స్వార్థపూరిత జీవన శైలులు పెరుగుతున్న ఈ కాలంలో అనాథలకు అండగా నిలుస్తూ వారి అంతిమ సంస్కారాల బాధ్యతను స్వీకరించిన ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ సభ్యుల సేవాభావాన్ని పట్టణ ప్రజలు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

మృతిచెందిన నాగరత్న

ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ సమీపంలో ఉన్న డాక్టర్ ఆనంద్ స్వరూప్ కాలనీలో నివసించిన అనాథ వృద్ధ మహిళ నాగరత్న బాయి అంత్యక్రియల నిమిత్తం శుక్రవారం పదివేల రూపాయల నగదును నిర్వాహకులకు అందజేశారు. కుటుంబ సభ్యులు లేని పరిస్థితిలో ఆమెకు గౌరవప్రదంగా అంతిమ వీడ్కోలు ఇవ్వాలనే సంకల్పంతో ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ సభ్యులు ముందుకు రావడం స్థానికులను కదిలించింది. ఈ సందర్భంగా సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్ మాట్లాడుతూ మనిషిగా జన్మించిన ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని కాపాడాలని, పరమాత్ముని ఆశీర్వాదంతో ఇటువంటి సేవ చేసే అవకాశం తమకు రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనాథలుగా జీవించిన వారు గౌరవప్రదంగా ఈ లోకాన్ని విడిచిపెట్టేలా చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతయని పేర్కొన్నారు. నేడు సమాజంలో సేవా భావం తగ్గిపోతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలకు సేవా సంస్థ అండగా నిలుస్తుందన్నారు. అనాథలు, నిరుపేదల సేవా కోసం సేవా సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుర్రప్ప, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, సభ్యులు మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

నగదు వితరణ గావిస్తున్న దృశ్యం

రాయల చెరువులో ఇంటింటి వద్ద చెత్త సేకరణను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో శశికళ
రాయల చెరువులోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో వీరరాజు డిప్యూటీ ఎంపీటీవో శశికళ

ఇంటింటి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన

డిప్యూటీ ఎంపీటీవో శశికళ..

యాడికి (తెలుగోడు), మే 15 :
యాడికి మండల పరిధిలోని రాయల చెరువు గ్రామంలో శుక్రవారం ప్రజలకు ఇంటింటి చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమాన్ని డిప్యూటీ ఎంపీటీవో శశికళ నిర్వహజంచారు. ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించి ప్రజలకు అవగాహన కలిగించారు . శుక్రవారం గ్రామంలో ప్రజలు పొడి చెత్త తడి చెత్త వేరుచేసి వాటిలో వాన పాములు వదిలి ఎరువులు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సలహాలు ఇచ్చారు. అనంతరం గ్రామ సచివాలయంలో సిబ్బంది. హాజరు పట్టికలు. ఇంటి పన్ను కోలాయి పన్ను తదితర రికార్డులు తనిఖీ చేశారు. సిబ్బందికి చెట్లను పెంచాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి గ్రామంలో ఇంటింటికి చెత్త బయట వేయకుండా బుట్ట వేయాలని పంచాయతీ సిబ్బంది వచ్చినా వెడల బండి లో వేయాలని సూచించాడు. కాల్వలను పరిశుభ్రంగా చేయాలని ప్రజలకు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో శశికళ ప్రజలకు సిబ్బందికి సూచించారు. జిల్లా అధికారులు మొబైల్ ఫోన్ ద్వారా మీ ఇంటి వద్దకు చెత్త సేకరణ వారు వస్తున్నారా లేదా అని అడగగా మీరు ఏ సమాధానం ఇస్తారు అని డిప్యూటీ ఎంపీడీవో శశికళ ప్రజలకు తెలపగా రోజు వస్తున్నారు మేడం అని ప్రజలు తెలిపారు నిజం చెప్పండి అంటే లేదు మేడం రోజు చెత్త

రాయల చెరువు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ఆవరణలో పంటలను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో శశికళ

సేకరణ వారు వచ్చి తీసుకొని పోతున్నారని వారు తెలిపారు అదేవిధంగా ఫోన్ వచ్చిన యెడల మీరు అదే మాట చెప్పాలని తెలిపారు. అనంతరం ఎంపీడీవో వీర రాజు డిప్యూటీ ఎంపీటీవో శశికళ కార్యదర్శి అరుణ్ కుమార్ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీర రాజు.డిప్యూటీ ఎంపీటీవో శశికళతో . కార్యదర్శి అరుణ్ కుమార్.ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యాడికి ఆర్డిటి పాఠశాలలో ఏటిఎల్ లలిత ఆధ్వర్యంలో కిశోర వికాసంపై అవగాహన సదస్సులు నిర్వహించిన దృశ్యం

ఆర్డిటీ ఆధ్వర్యంలో కిశోరి వికాసంపై అవగాహన

యాడికి (తెలుగోడు), మే 15 :
యాడికి, పెద్దపేట గ్రామాలలో శుక్రవారం కిషోరి వికాసంపై బాల బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. యాడికి ఆర్డిటి పాఠశాలలో కిషోర్ వికాసం గవర్నమెంట్ ప్రోగ్రాం సమ్మర్ సెషన్స్‌లో భాగంగా టీనేజ్ అమ్మాయిలు,అబ్బాయిలకు లైంగిక పునరుత్పత్తి, ఆరోగ్యం మరియు హెచ్ఐవి ,ఎయిడ్స్ పైన అవగాహన కల్పించారు. అలాగే పెద్దపేట గ్రామం ఆర్డిటి సంస్థ సీఓ ఆంజనేయులు ఆధ్వర్యంలో కిశోరి బాల బాలికలు సాధికారత కోసం వారికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో సిఓ ఆంజనేయులు. ఆర్‌డిటి. ఏ టి ఎల్ లలిత,అంగన్వాడీ టీచర్ హేమావతి, విజయలక్ష్మి, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపేటలో ఆర్డిటి. సి ఓ ఆంజనేయులు ఆధ్వర్యంలో కిషోర్ వికాసంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మహిళలకు పద్మజ ఓ దిక్సూచి

ఘనంగా ఆత్మీయ సత్కారం..

అనంతపురం కల్చరల్ (తెలుగోడు), మే 15 :
మహిళలు న్యాయవాది గాజుల పద్మజను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాలలో రాణించాలని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం లలిత కళాపరిషత్‌లో న్యాయవాది, పరిషత్ కార్యదర్శి బార్ అసోసియేషన్ తొలి అధ్యక్షురాలు గాజుల పద్మజాకు ఆత్మీయ సత్కారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా న్యాయవాది రామిరెడ్డి, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, సీనియర్ కళాకారుడు సంఘాల నారాయణస్వామి మురళి సుధాకర్ బాబు, లతో పాటు బార్ అసోసియేషన్ తొలి అధ్యక్షురాలు పద్మజ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు సాంస్కృతిక కార్యక్రమాలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న పద్మజ

పద్మజకు గజమాలతో సత్కారం చేస్తున్న దృశ్యం

ఆహుతులను అలరించాయి. అనంతరం వక్తలు పద్మజ గురించి మాట్లాడుతూ న్యాయవాది వృత్తిలో దాదాపు మూడు దశాబ్దాలుగా ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఒకపక్క వృత్తి న్యాయవాదిగా ప్రవృత్తి కళాకారులకు అండగా ఉంటూ వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకుంటూ వారికి అండగా ఉండడం ఎంతో అభినందనీయం అన్నారు. తండ్రి దివంగత నారాయణస్వామి మెలకువలతో కళాకారుల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. న్యాయవాదిగా పేద ప్రజలకు అండగా ఉంటూ వారి ఉన్నతి కోసం నిరంతరం కృషి చేశారన్నారు. అనంతరం ఆత్మీయులు స్నేహితులు బంధువులు గజ మాలలతో పూలహారాలతో శాలువాలతో ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమంలో సోమిరెడ్డి, అస్లాం భాష, శ్రీనివాసులు లోకేష్, లతో పాటు డాన్స్ మాస్టర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛ రథం పర్యటనపై అవగాహన

పొడి చెత్త వెయ్యండి వస్తువులు తీసుకోండి..
ఎంపీడీవో వీరరాజు.. డిప్యూటీ ఎంపీడీవో శశికళ..

యాడికి (తెలుగోడు), మే 15 :
పొడి చెత్త సేకరణ కోసం ప్రతి గ్రామంలో స్వచ్ఛరథం తిరుగుతోందని, ప్రజలు స్వచ్ఛరథం రాగానే పొడి చెత్త వేసి నిత్యావసర వస్తువులు తీసుకోవాలని ఎంపీటీవో వీరరాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలలకు స్వచ్ఛరథం వచ్చే వివరాలు వెల్లడించారు. ఈనెల 16 తేదీన లక్ష్యం పల్లి , 17న చందన, 18న గుడిపాడు, 19న యాడికి, 20న నిట్టూరు 21న ఎన్ చిక్కేపల్లి ,23న రాయల చెరువు, 24న యాడికి, 25న నగరూరు, 26న వేమలపాడు, 27న రాయలచెరువు, 28న యాడికి, 30న యాడికి, 31న యాడికి లో ఈ రథం తిరుగుతుందన్నారు. ప్రజలు పొడి చెత్త అట్టలు, ప్లాస్టిక, పనికిరాని వస్తువులు వేసి వాటికి తగిన వస్తువులు తీసుకోవచ్చు అన్నారు. పతి బుధవారం సంబధిత గ్రామ పంచాయితీలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో స్వచ్ఛ రథం ద్వారా చెత్త సేకరణ చేపడుతారన్నారు. ప్రతి గురువారం కళాశాలలు, అంగన్‌వాడీలు, ఫంక్షన్‌హాళ్లలో చెత్త సేకరణ చేపడతారని తెలిపారు.

నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఆర్యవర్ధన్ సత్తా

పెద్దపప్పూరు (తెలుగోడు), మే 15 :
గార్లదిన్నె ప్రభుత్వ పాఠశాలలో నాలుగవ తరగతి చదివిన ఆర్యవర్ధన్ గురుకుల పాఠశాల ప్రవేశం కోసం ఇటీవల నిర్వహించిన నవోదయ పరీక్షల్లో 100కు 81 మార్కులు సాధించి సత్తా చాటాడు. తమ కుమారుడు నవోదయకు ఎంపిక కావడం పట్ల ఆర్యవర్ధన్ తల్లిదండ్రులు కంబగిరి, లక్ష్మీదేవి తోటి విద్యార్థులకు మిఠాయిలను పంచి సంబరాలు జరుపుకున్నారు.

31లోగా ఇంటి పన్ను చెల్లించిన వారికి 5 శాతం డిస్కౌంట్

డిప్యూటీ ఎంపీటీవో శశికళ..

యాడికి (తెలుగోడు), మే 15 :
యాడికి మండలంలోని 14 పంచాయితీల పరిధిలోని ప్రజలు ఇంటి పన్ను, కుళాయి పన్నులు ఈ నెల 31వ తేదీలోగో చెల్లిస్తే 5 శాతం డిస్కౌంట్ ఇస్తామని డిప్యూటీ ఎంపీటీవో శశికళ తెలిపారు. ప్రజలు ఈనెల చివరిలోగా పన్నులు చెల్లించి డిసౌంట్ పొందాలన్నారు. 100 శాతం పన్నులు చెల్లించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయితీలో బిల్ కలెక్టర్లు ఇంటి పన్నులు వసూలు చేయాలని డిప్యూటీ ఎంపీడీవో శశికళ తెలిపారు. ప్రజలు పంచాయతీ సిబ్బందికి సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో శశికళ కోరారు.

బూదవర్తి గ్రామంలో వడగళ్లతో కురుస్తున్న భారీ వర్షం

బూదివర్తిలో వడగళ్ల వాన

ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం...

బెళగుప్ప (తెలుగోడు), మే 15 :
బెళుగుప్ప మండలం పరిధిలోని బూదివర్తి గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షంతో పాటు వడగళ్ళు పడ్డాయి. బూదివర్తి, శ్రీరంగాపురం గ్రామాలలో శుక్రవారం సాయంత్రం ఒకసారిగా వాతావరణం మారిపోయింది. తీవ్రమైన ఎండల తర్వాత ఒక్కసారిగా సాయంత్రం వేళ ఆకాశం నల్లగా మబ్బులు కమ్ముకొని ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. తీవ్ర ఎండల కారణంతో ప్రజలు ఉక్కుపోతతో ఇబ్బందులు పడే సమయంలో వడగళ్లతో వర్షం కురవడంతో ప్రజలకు కొంతవరకు కొంతవరకు ఉపశమనం లభించింది...

వడగళ్లను చూపుతున్న గ్రామస్తులు

చంద్రబాబుకి స్వాగతం పలుకుతున్న మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి

సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కి స్వాగతం

పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి..

రొళ్ల (తెలుగోడు), మే 15 :
పుట్టపర్తిలో ఏరోస్పేస్ పరిశ్రమ శంఖుస్థాపన కార్యక్రమానికు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,రక్షణ శాఖ కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కి పుట్టపర్తి ఎయిర్ పోర్ట్‌లో శుక్రవారం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వాగతం పలికారు.

నేడు శ్రీ శనీశ్వర స్వామి జయంతి

అమరాపురం (తెలుగోడు), మే 15 :
అమరాపురం బస్టాండ్ ప్రాంతంలో వెలసిన శ్రీ శనీశ్వర స్వామి జయంతి ఉత్సవం శనివారం అతి వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొని. తమ మొక్కు బడులను తీర్చుకోవాలని వారు కోరారు.

సీఎం పర్యటనలో పాల్గొన్న వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ

సీఎం సభలో పాల్గొన్న వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ

రొళ్ల (తెలుగోడు), మే 15 :
పుట్టపర్తిలో జరిగిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభలో మడకశిర శాసన సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి,రాష్ట్ర కుంచితిగా వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ నియోజక వర్గం నాయకులు పాల్గొన్నారు.

పుట్టపర్తికి తరలివెళ్తున్న నాయకులు

పుట్టపర్తిలో ముఖ్యమంత్రి పర్యటన

భారీగా తరలి వెళ్ళిన మండల టిడిపి నాయకులు..

రొళ్ల (తెలుగోడు), మే 15 :
ముఖ్యమంత్రి పర్యటనకు మండల నాయకులు అధికారులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. పుట్టపర్తిలో శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కేంద్ర రక్షణ శాఖా మాత్యులు రాజనాథ్ సింగ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా 'రూ. లక్ష కోట్లతో శ్రీ సత్యసాయి జిల్లాలో అడుగుపెడుతున్న ఏరోస్పేస్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు మడకశిర నియోజకవర్గం ఆర్.అనంతపురం వద్ద ఏర్పాటు చేయనున్న రెండు "డిఫెన్స్ ఆయుధాల తయారీ పరిశ్రమలకు" శంకుస్థాపన కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా వున్న నాయకులు కార్యకర్తలు అధికారులు బస్సుల ద్వారా వ్యక్తిగత వాహనాల ద్వారా ప్రజలు, మండల కేంద్రం నుంచి ఉదయం 7-00 గంటలకు వందలాది మంది తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, రాష్ట్రా వక్కలిగా సాధికార కన్వీనర్ వివిఎం పాండురంగప్ప, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, సింగల్ విండో డైరెక్టర్ భరత్, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, తో పాటు నాయకులు కార్యకర్తలు, రెవిన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది గ్రామాల ప్రజలు ఉన్నారు.

పుట్టపర్తికి తరలివెళ్తున్న నాయకులు

సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎంపి పార్థసారథి

బాలల భద్రమైన భవితకు కిశోరి వికాసం

కౌమార బాలబాలికల సాధికారతకు ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరాలు.. సీడీపీఓ సరస్వతి..

బత్తలపల్లి (తెలుగోడు), మే 15 :
బాలికల సమగ్ర అభివృద్ధి, భద్రత, ఆత్మవిశ్వాసం, విద్యా,ఆరోగ్య అవగాహన పెంపొందించే లక్ష్యంతో కిశోరి వికాసం ప్రత్యేక వేసవి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ సరస్వతి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం బత్తలపల్లిలోని అంగన్వాడీ కేంద్రం-5లో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును దెబ్బతీసి అనేక సామాజిక, ఆరోగ్య సమస్యలకు దారి తీస్తాయని ఆమె హెచ్చరించారు. విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, బాలల రక్షణ చట్టాలు, సైబర్ భద్రత, కెరీర్ మార్గదర్శకత్వం వంటి అంశాలపై బాలబాలికలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.ఈ నెల 1వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు ప్రతి మంగళవారం, శుక్రవారం కిశోరి వికాసం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 11 నుంచి 14 సంవత్సరాలు, 14 నుంచి 18 సంవత్సరాల బాలబాలికలను వేర్వేరు గ్రూపులుగా విభజించి శిక్షణ ఇవ్వాలని సూచించారు.

కిశోరి వికాసం సమ్మర్ క్యాంపులో అవగాహన కల్పిస్తున్న సీడిపిఓ సరస్వతి

బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1098కు సమాచారం అందించాలని కోరారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై బాలికలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించినట్లు చెప్పారు. అదేవిధంగా గర్భిణీలు, బాలింతలు, 6 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు అందించే టిహెచ్ఆర్ ప్రయోజనాలపై కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎర్రమ్మ, అంగన్వాడీ వర్కర్ శశికళ, కిశోరి బాలికలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

75 శాతం రాయితీపై పశుగ్రాస విత్తనాల పంపిణీ

పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి .. పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ యం.శ్రీనివాసులు ..

బత్తలపల్లి (తెలుగోడు), మే 15 :
పాడి రైతుల సంక్షేమం, వేసవి కాలంలో పాల దిగుబడి తగ్గకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం 75 శాతం రాయితీపై పశుగ్రాస విత్తనాలను అందిస్తున్నట్లు బత్తలపల్లి ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. శ్రీనివాసులు తెలిపారు.శుక్రవారం స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాల ప్రాంగణంలో రైతులకు పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వేసవిలో పాడి పశువులకు పచ్చిమేత అందించడం ద్వారా పాల ఉత్పత్తి తగ్గకుండా ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాయితీ విత్తనాలు పశువైద్యశాలలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు.ఐదు కేజీల విత్తనాల ప్యాకెట్‌ను రైతులు కేవలం రూ.115 చెల్లించి పొందవచ్చన్నారు. బోరుబావుల కింద సాగు చేస్తే 45 నుంచి 50 రోజుల్లోనే పచ్చిమేత కోతకు వస్తుందని వివరించారు.వేసవిలో మేత కొరతను అధిగమించేందుకు ఇది మంచి అవకాశమని, మండలంలోని పాడి రైతులు ఈ రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని



రైతన్నలకు రాయితీపై పశుగ్రాస విత్తనాలు అందజేస్తున్న ఏడి శ్రీనివాసులు

కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్యశాల సిబ్బంది, స్థానిక పాడి రైతులు పాల్గొన్నారు.

ఖాళీ ప్లేట్లతో సత్యసాయి కార్మికుల వినూత్న నిరసన

11వ రోజుకు చేరిన నిరవధిక దీక్షలు..

బత్తలపల్లి (తెలుగోడు), మే 15 :
తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ శ్రీసత్యసాయి తాగునీటి సరఫరా కార్మికులు శుక్రవారం ఖాళీ ప్లేట్లు పట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని సత్యసాయి ఓవర్‌హెడ్ ట్యాంకు వద్ద కార్మికులు చేపట్టిన నిరవధిక నిరసన కార్యక్రమం శుక్రవారంతో 11వ రోజుకు చేరుకుంది.?ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ.. జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను ఎంతో శ్రమకోర్చి కలిసి, తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశామని వివరించారు. అయితే వినతిపత్రం ఇచ్చినా మంత్రి నుంచి కానీ, ఉన్నతాధికారుల నుంచి కానీ ఎలాంటి స్పందన రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రక్తమాంసాలు ధారపోసి ప్రజలకు తాగునీరు అందిస్తున్న తమ పొట్ట కొట్టవద్దని, తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి తగిన స్పందన రాకపోతే, భవిష్యత్తులో అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరిస్తుందని

బత్తలపల్లిలో ఖాళీ ప్లేట్లు పట్టుకొని నిరసన తెలుపుతున్న సత్యసాయి కార్మికులు

ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బత్తలపల్లి, తాడిమర్రి, అప్పరాచెరువు ప్రాంతాలకు చెందిన సత్యసాయి కార్మికులు పాల్గొన్నారు.

బిజెపి కార్యకర్త వెంకట్రాయప్ప మృతికి నివాళి

విష్ణుసేన రూ. 10 వేలు ఆర్థిక సాయం ..

తనకల్లు (తెలుగోడు), మే 15 :
భారతీయ జనతా పార్టీ కార్యకర్త వెంకట్రాయప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి 10వేలు ఆర్థిక సహాయం మండల కన్వీనర్ బాబురెడ్డి ,ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న దృశ్యం



బిజెపి కార్యకర్త వెంకట్రాయప్పకు నివాళులర్పిస్తున్న దృశ్యం

హసనపురం చంటి చేతులమీదుగా అందజేశారు. మండల భారతీయ జనతా పార్టీ నాయకులు వారి పార్థివ దేహానికి భారతీయ జనతా పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలియజేసి పార్టీ ఎప్పుడు మృతుని కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర, జయచంద్ర, లీగల్ సెల్ జానకిరామ్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బాబాఫక్రుద్దీన్, బాలాజీ, విశ్వనాథ్, సోము, ఆంజనేయులు తదితరులు సానుభూతి తెలిపారు.

శ్రీ సత్యసాయి జిల్లా చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోయే రోజు..

రొళ్ల (తెలుగోడు), మే 15 :
దేశ రక్షణ రంగంలో కీలకమైన డిఫెన్సె తయారీ యూనిట్‌కు మడకశిర మండలం, ఆర్. అనంతపురం వద్ద 1800 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో కళ్యాణి స్ట్రాటెజిక్ సిస్టమ్స్ లిమిటెడ్, 340 కోట్ల వ్యయంతో ఎచ్ ఎఫ్ సి ఎల్ కంపెనీలకు భూమిపూజ జరగడం జిల్లాకు అపార గౌరవాన్ని తీసుకొచ్చిందని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల

డిఫెన్స్ ప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

డిఫెన్స్ ప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

తిప్పేస్వామి పేర్కొన్నారు. ఈ గొప్ప ప్రాజెక్టును మన రాష్ట్రానికి తీసుకురావడంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిఫెన్సె మినిస్టర్ రాజనాథ్ సింగ్ "ఆత్మనిర్భర్ భారత్" దృష్టికోణం, "మేక్ ఇన్ ఇండియా" సంకల్పం, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, కృషి కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ఈసందర్భంగా డిఫెన్సె కంపెనీ ప్రతినిధులను శుక్రవారం ఘనంగా సన్మానించారు.

చంద్రబాబు, రాజనాథ్ సింగ్‌కి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కి స్వాగతం

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ..

రొళ్ల (తెలుగోడు), మే 15 :
పుట్టపర్తిలో ఏరోస్పేస్ పరిశ్రమ శంఖుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రక్షణ శాఖ కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కి పుట్టపర్తి ఎయిర్ పోర్ట్‌లో శుక్రవారం ఎమ్మెల్యే,టీటీడీ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎం ఎస్ రాజు స్వాగతం పలికారు.

గంటాపురం గ్రామంలో కిశోరి వికాసం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డి హనుమంతప్ప

బాలికల ఆరోగ్యమే సమాజాభివృద్ధికి బలం

కిశోరీల ఆరోగ్య చైతన్యమే భవిష్యత్‌కు భరోసా.. గంటాపురం గ్రామంలో కిషోరి వికాసం కార్యక్రమం..

బత్తలపల్లి (తెలుగోడు), మే 15 :
బాలికల ఆరోగ్య పరిరక్షణ, సాధికారత సమాజాభివృద్ధికి కీలకమని ఆర్‌డీటీ రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప, కౌన్సిలర్ శోభారాణి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గంటాపురం గ్రామంలో ఉమెన్ డెవలప్మెంట్, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సహకారంతో ఆర్డిటి ఆధ్వర్యంలో కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలపై సమీక్ష చేపట్టి, ముఖ్యంగా కౌమారదశలో బాలికలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక అవగాహన,ముఖ్యంగా రుతుచక్రం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం అవసరం, హెచ్ఐవీ,ఎయిడ్స్‌పై అప్రమత్తత వంటి అంశాలపై ఆర్‌డీటీ జూనియర్ డాక్టర్లు సమగ్రంగా వివరించినట్లు చెప్పారు. సదస్సులో గ్రామానికి చెందిన యువతులు, బాలికలు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 31 మంది కిశోర్ బాలబాలికలు హాజరై తమ సందేహాలను నివృణులను అడిగి నివృత్తి చేసుకున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డీటీ ప్రతినిధులు, కౌన్సిలర్లు, జూనియర్ డాక్టర్లు, సీఓ, సీబీటీ, బీఓడీ, సీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

బస్సులో పుట్టపర్తి బయలుదేరుతున్న నాయకులు అధికారులు

పుట్టపర్తిలో ముఖ్యమంత్రి పర్యటన

భారీగా తరలి వెళ్ళిన మండల టిడిపి నాయకులు, అధికారులు..

అగళి (తెలుగోడు), మే 15 :
ముఖ్యమంత్రి పర్యటన కు భారీగా మండల నాయకులు అధికారులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. పుట్టపర్తిలో శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కేంద్ర రక్షణ శాఖా మాత్యులు రాజనాథ్ సింగ్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా 1 లక్ష కోట్లతో శ్రీ సత్యసాయి జిల్లాలో అడుగుపెడుతున్న ఏరోస్పేస్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు మడకశిర నియోజకవర్గం ఆర్.అనంతపురం వద్ద ఏర్పాటు చేయనున్న రెండు "డిఫెన్స్ ఆయుధాల తయారీ పరిశ్రమలకు" శంకుస్థాపన కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా వున్న నాయకులు కార్యకర్తలు అధికారులు బస్సుల ద్వారా వ్యక్తిగత వాహనాల ద్వారా ప్రజలు, మండల కేంద్రం నుంచి ఉదయం 7-00 గంటలకు వందలాది మంది తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ తో పాటు నాయకులు కార్యకర్తలు, ఎంపీడీవో గంగాధర్ ఏవో రాజేంద్రప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలల భద్రమైన భవితకు కిశోరి వికాసం

సూపరవైజర్ లీలావతి ..

రొళ్ల (తెలుగోడు), మే 15 :
బాలికల సమగ్ర అభివృద్ధి, భద్రత, ఆత్మవిశ్వాసం, విద్యా,ఆరోగ్య అవగాహన పెంపొందించే లక్ష్యంతో కిశోరి వికాసం ప్రత్యేక వేసవి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపరవైజర్ లీలావతి తెలిపారు. శుక్రవారం మండలంలోని రత్నగిరి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును దెబ్బతీసి అనేక సామాజిక, ఆరోగ్య సమస్యలకు దారి తీస్తాయని ఆమె హెచ్చరించారు. విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, బాలల రక్షణ చట్టాలు, సైబర్ భద్రత, కెరీర్ మార్గదర్శకత్వం వంటి అంశాలపై బాలబాలికలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.ఈ నెల 1వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు ప్రతి మంగళవారం, శుక్రవారం కిశోరి వికాసం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 11 నుంచి 14 సంవత్సరాలు, 14 నుంచి 18 సంవత్సరాల బాలబాలికలను వేర్వేరు గ్రూపులుగా విభజించి శిక్షణ ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాల సమాచారం తెలిసిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1098కు సమాచారం అందించాలని కోరారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై బాలికలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ రమాదేవి, శివలింగమ్మ,కిశోరి బాలికలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

కిషోరి బాలికలకు అవగాహన కల్పిస్తున్న సూపరవైజర్ లీలావతి

రోడ్డుపై నిరసన తెలుపుతున్న దృశ్యం

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు ఉపసంహరించుకోవాలి

కోసిగి (తెలుగోడు), మే 15 :

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సిఐటియు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కోసిగిలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ మండల నాయకులు వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు రైతు సంఘం మండల కార్యదర్శి వీరేష్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల అయిపోయిన వెంటనే యుద్ధం పేరుతో నా పెట్రోల్ డీజిల్ పై లీటర్ కు మూడు రూపాయల పెంచుతూ ప్రజల పైన భారాల మోపిందని వారు విమర్శించారు ఒకవైపు నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి మరోవైపు ఉపాధి లేక ప్రజల బతకడానికి అనేక ఆవస్థలు పడుతుంటే ఈరోజుకేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడంతో ప్రజల పరిస్థితి మూల్గే నక్కపై తాటిపండు పడినట్లు చందంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువు ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలోప్రజలును సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మారయ్య, రాఘవరెడ్డి ,పామన్న, చిన్నాన్న, వీరయ్య ,నర్సారెడ్డి ,రాజు, అంజి, రాజీవ్, ఎల్లప్ప, దేవరాజ్, అనిల్, శీను, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న సిపిఐ రైతు సంఘం నాయకులు

రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

వ్యవసాయానికి బడ్జెట్లో 50 శాతం కేటాయించాలి..
తహసీల్దార్‌కు వినతిపత్రం..
రైతు సంఘం నాయకులు వెంకట్రాముడు యాదవ్..

యాడికి (తెలుగోడు), మే 15 :

వ్యవసాయాన్ని కాపాడాలని రైతు సంఘం నాయకులు వెంకట్రాముడు యాదవ్ కోరారు. కూటమిప్రభుత్వం వ్యవసాయానికి బడ్జెట్లో 50 శాతం నిధులు కేటాయించాలని కోరుతూ శుక్రవారంపెద్దవడుగూరు మండల తహశీల్దార్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి.వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రభుత్వం చెప్పిన విధంగా 20 వేల రూపాయలు వెంటనే రైతుల ఖాతాలో జమచేయాలన్నారు. ఉచిత పంటల బీమా పథకాన్ని పునర్ధరించాలని, ధరల స్థిరీకరణకు కనీసం రూ.3వేల కోట్లు కేటాయించాలిలని, ప్రకృతి విపత్తుల నిధికి రూ.4వేల కోట్ల కేటాయించాలి. వడ్డీ రాయితీకి రూ.2 వేల కోట్లు కేటాయించాలని, మైనర్ ఇరిగేషన్‌కి కనీసం రూ. 5వేల కోట్లు కేటాయించాలని, ఇన్ పుట్ సబ్సిడీలు,పంటల బీమా పరిహారం వెంటనే చెల్లించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వ హామీ మేరకు నూతన కౌలు చట్టాన్ని తీసుకోవాలని,కౌలురైతులకు ఆర్.బి.ఐ నిబంధనల ప్రకారం ఐదు లక్షల వరకు షూరిటీ లేని పంట రుణాలు ఇవ్వాలని, వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి వెంకట రాముడు యాదవ్ . సిపిఐ సీనియర్ నాయకులు వ డుగురు నారాయణ సిపిఐ నాయకులు ఆదినారాయణ సుధాకర్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి నాగేంద్ర నారాయణస్వామి సంజన్న తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ కు ఘన స్వాగతం పలుకుతున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు ఘన స్వాగతం

మంత్రి పయ్యావుల కేశవ్..

బెళగుప్ప (తెలుగోడు), మే 15 :

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో దేశం గర్వించే అత్యంత ప్రతిష్టాత్మకమైన అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏ ఎమ్ సి ఏ) డిఫెన్స్ ప్రాజెక్టును ఏరో నాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ-డీఆర్డీఓ సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేయనున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి శుక్రవారం ఉదయం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన . కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు రాష్ట్ర ఆర్థిక శాఖ, వాణిజ్య, పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఘన స్వాగతం పలికారు..

పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ కు ఘన స్వాగతం పలుకుతున్న నాయకులు, అధికారులు

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలి

సహనం కోల్పోతే రాష్ట్రవ్యాప్త సమరమే.. కేవీపీఎస్ హెచ్చరిక..

పెద్దకడబూరు (తెలుగోడు), మే 15 :

దళిత క్రైస్తవులను ఎస్సీలుగానే కొనసాగించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా అధ్యక్షులు దేవసహాయం హెచ్చరించారు. శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోని కేవీపీఎస్ కార్యాలయంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దేవసహాయం, జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడుతూ దళితులు క్రైస్తవం లేదా ఇస్లాం మతం స్వీకరించినంత మాత్రాన వారి కులం మారదని స్పష్టం చేశారు. సామాజిక అసమానతలు ఇప్పటికీ కొనసాగుతున్న నేపథ్యంలో దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లు నిరాకరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. చింతాడ ఆనంద్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆవేదన వ్యక్తం చేస్తూ, దళితులకు మాత్రమే మత స్వేచ్ఛ లేకుండా చేయడం అన్యాయమన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 25ల ప్రకారం అందరికీ సమాన హక్కులు ఉండాలని, మతంతో సంబంధం లేకుండా దళితులకు ఎస్సీ హోదా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అగ్రకులాలు మతం మారినా కులం మారదని, అయితే దళితులు మతం మారితే మాత్రమే కులం మారినట్లు పరిగణించడం వివక్షాత్మక విధానమని విమర్శించారు. ఎస్టీలు మతం మారినా ఎస్టీలుగానే కొనసాగుతున్నప్పుడు దళితులకు మాత్రమే ఈ నిబంధన ఎందుకని ప్రశ్నించారు. "నాడు గుడిలోకి రానివ్వలేదు, నేడు చర్చికి వెళ్లినా హక్కులు కోల్పోతున్నాం, మేము ఏ దేవుడిని ప్రార్థించాలి?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 1950 రాష్ట్రపతి ఉత్తర్వులోని వివక్షాత్మక నిబంధనలను రద్దు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పును పునర్విచారణకు పంపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. దళిత క్రైస్తవుల సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం ప్రదర్శిస్తే గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దాడులు జరిగితే సహించబోమని, దళిత క్రైస్తవుల ఐక్య శక్తిని చాటుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్మ కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమాల అంతోని, కేవీపీఎస్ మండల నాయకులు కలుగొట్ల రాజారమేష్, ఎస్. తిమ్మన్న, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాము, సుమాల రాజు, గుడికల ఆనంద్, కలుగొట్ల రంగన్న, నల్లన్న, ఎర్రకోట అరుణ్, సిరాల దొడ్డి యోహాను తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు దేవసహాయం

కేవీపీఎస్ కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

పెళ్లి బృందం బొలెరోను ఢీకొన్న మరో వాహనం

ముగ్గురికి తీవ్ర గాయాలు.. డ్రైవర్‌పై కేసు నమోదు..

పెద్దకడబూరు (తెలుగోడు), మే 15 :

పెళ్లి భోజనాలు ముగించుకొని స్వగ్రామానికి వెళ్తున్న పెళ్లి బృందం రోడ్డు ప్రమాదానికి గురైంది. దీంతో ముగ్గురు మహిళలు తీవ్రంగా గాయపడినట్లు ఎస్ఐ మారుతి శుక్రవారం విలేకరులకు తెలిపారు. పెద్దకడబూరు గ్రామంలో పెళ్లి కార్యక్రమం ముగించుకొని కౌతాళం మండలం ఉరుకుందకు మహేంద్ర బొలెరో ట్రక్కు వాహనం (ఏపీ 39 టీఎన్ 0836)లో పెళ్లి వారు బయలుదేరినట్లు తెలిపారు. ఈ క్రమంలో దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామం వైపు నుంచి వస్తున్న మరో బొలెరో వాహనాన్ని డ్రైవర్ మనోహర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ ముందున్న వాహనాన్ని వెనుక నుంచి ఢీ కొట్టినట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో వాహనంలో ప్రయాణిస్తున్న రూతమ్మ, సుధారాణి, బుజ్జమ్మలకు చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు, బాధితుల ఫిర్యాదు మేరకు డ్రైవర్ మనోహర్‌పై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మారుతి వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన రూతమ్మ, మరో చిన్నారి

వైభవంగా శ్రీ చౌడేశ్వరి అమ్మవారి పంచజ్యోతి ఉత్సవం

అమరాపురం (తెలుగోడు), మే 15 :

మండల పరిధిలోని తమ్మడేపల్లి పంచాయితీ దేవగానపల్లిలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మ వారి పంచ జ్యోతి ఉత్సవం వైభవంగా శ్రీ చౌడేశ్వరీ దేవి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెల్లవారుజాము నుండి శ్రీ చౌడేశ్వరి దేవికి అభిషేకం, వివిధ రకాల పూజలు అర్చకులు బాలాజీ స్వామి నిర్వహించారు. మహిళలు హారతులను మోసుకొని పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయం చేరుకొని అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. పంచ జ్యోతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు .దేవగానపల్లి దేవాలయము చుట్టూ భక్తులు , గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అర్చకులు శ్రీ చౌడేశ్వరి దేవికి మహా మంగళహారతి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

చౌడేశ్వరీ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తి
దేవగనపల్లిలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారు

చౌడేశ్వరీ అమ్మవారికి హారతులు తీసుకువస్తున్న భక్తులు

భద్రతపై ప్రజలకు అవగాహన

సిఐ నగేష్ ..

ముద్దనూరు (తెలుగోడు), మే 15 :

వేసవిలో జరిగే చోరీలు, తదితర సంఘ వ్యతిరేక కార్యక్రమాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సిఐ నగేష్ బాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని చౌటుపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ, గ్రామాల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు, అనుమానాస్పదం వ్యక్తులు సంచరించిన వెంటనే (డయల్ 100) కానీ సంబంధిత పోలీస్ స్టేషన్ కు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. అలాగే పోక్స్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ నగేష్

నేడు గోవాలో అంతర్జాతీయ అవార్డుల మహోత్సవం

ఐ.హెచ్.ఆర్.ఎఫ్ నేషనల్ చైర్మన్ అడ్వకేట్ కె.అనిల్ కుమార్..

ఎమ్మిగనూరు (తెలుగోడు), మే 15 :

గోవాలో ఐ.హెచ్.ఆర్.ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం "అంతర్జాతీయ అవార్డుల మహోత్సవం" జరుగనుందని ఐ.హెచ్.ఆర్.ఎఫ్ నేషనల్ చైర్మన్ అడ్వకేట్ కె.అనిల్ కుమార్ తెలిపారు. ప్రతి సంవత్సరం వివిధ రాష్ట్రాల రాజధానుల్లో ఈ సమావేశం నిర్వహిస్తున్నారన్నారు. 2025-26లో వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని గుర్తించి సన్మానిస్తారన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల ఫెడరేషన్ నిర్వహిస్తున్న "అంతర్జాతీయ అవార్డుల మహోత్సవం"లో భాగస్వాములు అయి విజయవంతం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

ఏరోస్పేస్ రంగానికే ఒక గేమ్ ఛేంజర్

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

పుట్టపర్తి, (తెలుగోడు), మే 15 :

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పరిధిలోని బ్రాహ్మణపల్లి వద్దనున్న సభా వేదికలో గురువారం ప్రతిష్టాత్మకమైన అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (సామీజాకా) డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ డిఫెన్స్ ప్రాజెక్టు ఏర్పాటు.. పుట్టపర్తి చరిత్రలో ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదని పేర్కొన్నారు. భగవాన్ ?శ్రీ సత్యసాయి బాబా గారు నడయాడిన ఈ పుణ్యస్థలం, ఇకపై కేవలం ఆధ్యాత్మిక కేంద్రం మాత్రమే కాదు, ఒక టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌గా మారబోతోందన్నారు.?బాబా గారి దూరదృష్టితో ఎన్నో ఏళ్ల క్రితమే ఇక్కడ ఒక ఎయిర్‌పోర్ట్ నిర్మించడం, ఇప్పుడు డిఆర్డిఓ సంస్థ ద్వారా ఇంత గొప్ప ప్రాజెక్ట్ మన రాష్ట్రానికి రావడం చాలా గర్వకారణమన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదు, ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలకు అనుగుణంగా ఉందన్నారు. కేంద్ర , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పుట్టపర్తిలో దాదాపు 650 ఎకరాల్లో డిఆర్డిఓ-ఏడిఏ (ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ) కి సంబంధించిన ఒక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నాయని,?ఇక్కడ 5వ తరం స్వదేశీ స్టెల్త్ ఫైటర్ ప్లేన్స్ మరియు అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ జరగబోతోందన్నారు. ఈ ప్రాజెక్ట్ పుట్టపర్తికే కాకుండా, మన దేశ ఏరోస్పేస్ రంగానికే ఒక గేమ్ ఛేంజర్ కాబోతోందన్నారు. దీని వల్ల ?దాదాపు లక్ష నుండి రెండు లక్షల కోట్ల పైచిలుకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది, ఇది ఆర్థికంగా మరియు ఉపాధి పరంగా ఎంతో మేలు చేస్తుందన్నారు. మన సత్యసాయి జిల్లా యువతకు వేలాది సంఖ్యలో స్కిల్డ్ మరియు అన్‌స్కిల్డ్ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ?ఏరోస్పేస్ రంగంతో పాటు ఇంజనీరింగ్ సర్వీసెస్, ఆర్.అండ్.డి, లాజిస్టిక్స్, ఐటి మరియు హాస్పిటాలిటీ రంగాల్లో కూడా ఎన్నో అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ?ఈ ప్రాజెక్ట్ ద్వారా పుట్టపర్తిలో హాస్పిటాలిటీ మరియు లోకల్ ఎంటర్‌ప్రైజెస్ రంగాలలో గొప్ప మార్పులు రాబోతున్నాయని, ఇంతటి భారీ ప్రాజెక్ట్ పుట్టపర్తికి రావడం వల్ల ఇక్కడి మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఇది స్వామివారి ఆశీస్సులతో మన పుట్టపర్తికి మరియు సత్యసాయి జిల్లాకు అందిన ఒక గొప్ప వరప్రసాదం అని అన్నారు. ?భారతదేశ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడంలోనూ, స్వదేశీ పరిజ్ఞానంతో 5వ తరం స్టెల్త్ ఫైటర్ ప్లేన్స్ తయారీలోనూ మనం స్వయం సమృద్ధి సాధించబోతున్నామన్నారు. కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ మరియు గ్లోబల్ ఏరోస్పేస్ మ్యాప్‌లో పుట్టపర్తికి ఒక ప్రత్యేక స్థానం లభించబోతోందన్నారు. అతి చిన్న వయసులో తనకు ఈ గొప్ప అవకాశం కల్పించిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు, గత 35 ఏళ్లుగా తన కుటుంబంపై ఆదరాభిమానాలు చూపిస్తున్న అందరికీ పాదాభివందనాలు తెలియజేశారు. ఈ ప్రాజెక్ట్‌ను మన పుట్టపర్తికి తీసుకువచ్చినందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ?రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ గారికి, ఈ ప్రాజెక్ట్ కోసం ఎన్నో రాష్ట్రాలు పోటీ పడినప్పటికీ ఆంధ్రప్రదేశ్ మీద నమ్మకంతో ఇక్కడికి కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ?ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, ఐటి మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. యువత కలలను సాకారం చేయడానికి, ఆంధ్రప్రదేశ్ వైపు ఎన్నో పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్‌కి కోటి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్డిఓ అధికారులు మరియు సిబ్బంది అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పుట్టపర్తిని భారతదేశపు ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ విప్లవానికి కేంద్ర బిందువుగా నిలబెట్టే దిశగా ఈ ప్రయాణం మొదలైందని, ఈ శంకుస్థాపన కేవలం ఒక భవన నిర్మాణం మాత్రమే కాదు, ఇది ప్రధాని నరేంద్ర మోదీ 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు నిదర్శనం అన్నారు.

?దీనికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్

సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులకు ఘనంగా వీడ్కోలు

పుట్టపర్తి (తెలుగోడు), మే 15 :
పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు,కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, మంత్రి నారా లోకేష్ బాబు కు పుట్టపర్తి విమానాశ్రయంలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు సీఎం , కేంద్రమంత్రులు రాజ్ నాథ్ సింగ్, రామమోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ బాబు కు ఘనంగా వీడ్కోలు పలికారు. వీడ్కోలు పలికిన వారిలో మంత్రులు సవితమ్మ , ఎంపీ పార్థసారథి,ఎమ్మెల్యేలు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,బండారు శ్రావణి, బిజెపి జాతీయ నాయకులు సోమగుట్ట విష్ణువర్ధన్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,జేసి మంత్రి మౌర్య భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వాంగ సుందరంగా మహానాడు

మహానాడు విజయవంతానికి పక్కా ప్రణాళికతో వ్యూహరచన.. పసుపు పండుగకు భారీ ఏర్పాట్లకు సిద్ధమవుతున్న పార్టీ శ్రేణులు.. ఎంపీ వేమిరెడ్డి ..

నెల్లూరు (తెలుగోడు ప్రతినిధి), మే 15 :
నెల్లూరు జిల్లా రాజకీయ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఘట్టం ఆవిష్కృతం కాబోతోందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కోవూరు నియోజకవర్గం, కొడవలూరు మండలం, రాచర్లపాడు లోని ఇఫ్కో కిసాన్ సెజ్ లో ఏర్పాటు చేస్తున్న మహానాడు ప్రాంగణాన్ని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ,గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ,టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు ఎమ్మెల్సీబీదా రవిచంద్ర,సీఎం ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధికోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లతోకలసి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో ఈనెల 27,28,29 తేదీలలో నిర్వహించనున్న మహానాడు వేదిక ను సర్వాంగ సుందరంగా రూపు దిద్దు కుంటోంద న్నారు.తెలుగుదేశం పార్టీ నాయకత్వం ,మహానాడు సన్నాహక కమిటీ, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో "మహానాడు"ను సర్వసన్నద్ధం చేయనున్నా మన్నారు. దిగ్విజయంగా మహానాడు నిర్వహించేందుకు సభా ప్రాంగణం, పార్కింగ్, ట్రాఫిక్, వసతి, భోజన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారించా మన్నారు.మహానాడు ను నిర్వహించే అవకాశం తొలిసారిగా నెల్లూరు జిల్లాకు దక్కడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా టీడీపీ నేతలు మహానాడు ను విజయవంతం చేసేందుకు సమిష్టిగా కృషిచేస్తున్నా రన్నారుఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఆమెమాట్లాడుతూ మొట్ట మొదటి సారిగాయువనేత , మంత్రి వర్యులు నారా లోకేష్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు అయ్యాక నెల్లూరు లో మహానాడు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు.మహానాడు సన్నాహక కమిటి సమావేశం అనంతరం ప్రాగంణం పనులు మరింత వేగవంతం అయ్యాయన్నారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు రావు ప్రత్యేక పర్యవేక్షణచేస్తున్నరన్నారు.ఎప్పుడెప్పుడా అని మహానాడు పండుగ కోసంటిడిపిశ్రేణులు ,అభిమానులు ఎదురు చూస్తున్నారన్నారు.రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు కార్యకర్తలు సమిష్టి సహకారంతో మహానాడును విజయవంతం చేసుకోబోతున్నామన్నారు. పర్యటనలో నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,టిడిపినాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానాడు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

మహానాడు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

మంత్రి లోకేష్‌ను కలిసిన రాష్ట్ర బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బెస్త పవన్ కుమార్ వ్యాస్

గ్రేటర్ రాయలసీమ బెస్తల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి లోకేష్‌కు వినతిపత్రం.. రాష్ట్ర బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బెస్త పవన్ కుమార్ వ్యాస్ ..

అనంతపురం రూరల్ (తెలుగోడు), మే 15 :
గ్రేటర్ రాయలసీమ బెస్తల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బెస్త పవన్ కుమార్ వ్యాస్ కోరారు. ఈ మేరకు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కి వినతిపత్రం అందించారు. సముద్రతీర ప్రాంతాల్లో మత్స్యకారులకు ఇస్తున్న మత్స్య భరోసాకు సమానంగా మైదాన ప్రాంత బెస్తలకు బెస్త నేస్తం పథకం అమలు చేయాలని, వ్యాస పౌర్ణమి, (గురు పౌర్ణమి)భీష్మ ఏకాదశి పండుగ లను జాతీయ పండుగలుగా గుర్తించాలని, గంగమ్మ జాతర్లను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని, మత్స్యకార సొసైటీలలో జీవో నెంబర్ 98 కఠినంగా అమలు జరిపిలిఅన్య కులస్తులతో నిండిన మత్స్య సహకార సంఘాలను రద్దు చేయాలని, రాయలసీమ ప్రాంతంలో చిన్నచిన్న వాగులు, వంకలు,నదులు చెరువులు,కుంటలు ఉన్నందున అక్కడ మత్స్య సహకార సంఘాలు ఏర్పాటు చేయడానికి వీలుపడదన్నారు. ఆ ప్రాంతాలలో గల సాంప్రదాయ మత్స్యకారులకు మత్స్యకార లైసెన్సులు మంజూరు చేయాలని కోరారు. మత్స్య సహకార సంఘాలలో సభ్యులు, మత్స్యకార లైసెన్సులు కలిగిన సాంప్రదాయ మత్స్యకారులకు 50 సంవత్సరములకే పెన్షన్ ఇవ్వాలని, ప్రతి జిల్లా కేంద్రంలో గంగపుత్ర భవన్ ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్న ప్రాంతాలలో అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, గంగమ్మ దేవాలయాల నిర్మాణాలు ప్రభుత్వమే చేపట్టి సాంప్రదాయ మత్స్యకారుల సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలన్నారు. స్వాతంత్ర్యానంతరం చట్టసభలలో స్థానం లేని బెస్తలకు ఎమ్మెల్సీ సీటు కేటాయించాలనిచ స్థానిక సంస్థలలో,పార్టీ పదవులలో జనాభా ప్రాతిపదికన ప్రాధాన్యతను కలిగించాలని ఆయన కోరారు.

బెళుగుప్ప మంగోటి చెరువు వద్ద గల చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, ఎంపీడీవో లక్ష్మీనారాయణ . సిబ్బందితో మాట్లాడుతున్న డిపిఓ నాగరాజు నాయుడు

బెళుగుప్పలో జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీ

ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణపై ఆరా .. జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు..

బెళగుప్ప (తెలుగోడు), మే 15 :
బెళుగుప్పలో శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు గ్రామపంచాయతీలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ జరుగుతుందా లేదా అని ఆరా తీశారు. ప్రతిరోజు గ్రీన్ అంబాజిడర్స్(స్వచ్ఛభారత్ కార్మికులు) తడిచెత్త,పొడిచెత్త వేరుగా చెత్త బండ్లతో తీసుకొని వెళ్తున్నారని డిపిఓ నాగరాజు నాయుడుకు ప్రజలు తెలిపారు. అలాగే గ్రామ సమీపంలోని మంగోటి చెరువు వద్ద ఉన్న చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. గ్రామంలో ఇటీవల జరిగిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. డిపిఓ నాగరాజు నాయుడుతోపాటు ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఈఓఆర్డి హనుమంత రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మంజునాథ్,సాహాస్ ఎన్జీవో కోఆర్డినేటర్ ఆంజనేయులు, స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది చేస్తున్న తాగునీటి పైపు లీకేజ్ పనులను పరిశీలిస్తున్న డిపిఓ నాగరాజు నాయుడు , ఎంపీడీవో లక్ష్మీనారాయణ

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ..

నెల్లూరు (తెలుగోడు ప్రతినిధి), మే 15 :
ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్ కుమార్ తో కలిసి కలెక్టర్ ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు తమ సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ఉద్యోగుల సమస్యలను ఆలకించిన కలెక్టర్ పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేకంగా అర్జీలు స్వీకరించారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు, సంఘాల నేతలు తమ సమస్యలపై అర్జీలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతినెల మూడో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉద్యోగుల గ్రీవెన్స్ డే ను నిర్వహిస్తున్నామని చెప్పారు.గ్రీవెన్స్ డే లో ఉద్యోగులు తెలిపిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నాగరాజు కుమారి, మెప్మా పీడీ కిరణ్ కుమార్,బీసీ వెల్ఫేర్ అధికారి వెంకట లక్ష్మమ్మ, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, డిఎం అండ్ హెచ్ఓ సుజాత, ఆర్టీసీ ఆర్ఎం షమీమ్ వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగస్తుల గ్రీవెన్స్ డేలో సమస్యలు వింటున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఉద్యోగస్తుల గ్రీవెన్స్ డేలో వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు క్షేత్రస్థాయిలో తనిఖీ

జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్...

బెళగుప్ప (తెలుగోడు), మే 15 :
ఉరవకొండ మండలం పరిధిలోని హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ లైనింగ్ పనులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ క్షేత్రస్థాయిలో శుక్రవారం ఉదయం తనిఖీ చేశారు. జిల్లాలో సాగునీటి వ్యవస్థను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా, ఈ కాలువ లైనింగ్ పనుల పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు గత సంవత్సరం చేపట్టడం జరిగిందనీ, ప్యాకేజ్ 88 నుండి 216.3 కిలోమీటర్ల పొడవునా కర్నూలు, అనంతపురం జిల్లాలో హంద్రీనీవా జలాలు ప్రవాహం ఉంటుందని, ఇందులో మన అనంతపురం జిల్లాలో 144 కి.మీ నుండి 216.3 కి.మీ పొడుగునా విస్తరించి ఉందని తెలుపుతూ ఇందులో ఎక్కడ కూడా గండ్లు పడకుండా సీపేజీ లీకేజీ లేకుండా లైనింగ్ పనులు జిల్లాలో 82 కిలోమీటర్ల పరిధిలో 6.50 కిలోమీటర్ల కాలువ లైనింగ్ పనులు గుర్తించి వాటి పనులు పురోగతిలో ఉన్న నేపథ్యంలో ఉరవకొండ మండలం కౌకుంట్ల, రాంపురం పరిధిలో జరుగుతున్న లైనింగ్ పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు.సాగు నీరు రైతులకు ఇబ్బంది కాకుండా ఉండేందుకు వీటిని అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను మరియు కాంట్రాక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుంతకల్ డివిజన్ శ్రీనివాస్ నాయక్,కాంట్రాక్టర్ ప్రతినిధి రామకృష్ణ యాదవ్, డిఈఈ రమణ, ఏఈలు సుదర్శన్ మూర్తి, రెవెన్యూ తదితర అధికారులు పాల్గొన్నారు.

కౌకుంట్ల రాంపురం పరిధిలో జరుగుతున్న హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

కౌకుంట్ల రాంపురం పరిధిలో జరుగుతున్న హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ఉరవకొండ మండలం కౌకుంట్ల రాంపురం పరిధిలో జరుగుతున్న హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

భక్తజనసందోహం నడుమ వైభవంగా జొన్నవాడ కామాక్షితాయి రథోత్సవం

పోటెత్తిన భక్తులు.. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ..

నెల్లూరు (తెలుగోడు ప్రతినిధి), మే 15 :
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాబుచ్చిరెడ్డిపాలెం మండలం జోన్నవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షి తాయీ అమ్మవారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అందులో బాగంగా శుక్రవారం నిర్వహించిన రథోత్సవం లో కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ని ప్రముఖ పుణ్య క్షేత్ర మైన శ్రీ జ్ఞానప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరాలయం నుండి అక్కడి మర్యాదలతో వచ్చిన శాశ్వత సారే ను ప్రత్యేకంగా స్వామి వార్ల కు అందజేశారు.ఆలయ చైర్మన్ తిరుమూరి అశోక్ రెడ్డి, వేద పండితులు,పాలకమండలి సభ్యులు మేళతాళాలతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి శ్రీకాళహస్తి నుండి వచ్చిన దేవస్థానం పాలకమండలి సభ్యులు,వేద పండితులకు ఇతర అధికారులకు వారు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా రథోత్సవం లో ఎమ్మెల్యే భక్తులతో కలసి పాల్గొన్నారు.ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిమాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేలాఅమ్మవారి కృపా కటాక్షాలు అందరికి కలగాలని కోరుతున్నామన్నారు. ప్రజలందరిపై అమ్మవారి దయ మెండుగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు,కూటమి నాయకులు,దేవాలయ అధికారులు పాల్గొన్నారు.. భక్తుల జయజయధ్వానాల మధ్య రథోత్సవం అత్యంత కోలాహలంగా సాగింది.

కామాక్షి తాయికి సారె తీసుకువస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

జొన్నవాడ కామాక్షితాయి రథోత్సవంలో పోటెత్తిన భక్తులు

అన్నమయ్య జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా పులి నరేంద్రకుమార్ రెడ్డి

మదనపల్లె (తెలుగోడు), ఏప్రిల్ 15 :

అన్నమయ్య జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా పులి నరేంద్ర కుమార్ రెడ్డిని నియమిస్తూ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తాను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థి నాయకుడిగా, 1993లో బీజేవైఎం ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 1996లో వాయల్పాడు అసెంబ్లీ ఇన్చార్జిగా, 1999 ఎన్నికల్లో తంబళ్లపల్లి ఎన్నికల కోఆర్డినేటర్‌గా, 2000 సంవత్సరంలో మదనపల్లి మున్సిపల్ ఎన్నికల క్యాంపైనర్‌గా, 2006 సంవత్సరంలో పీలేరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ నుంచి 2012 వరకు అసెంబ్లీ కన్వీనర్‌గా, 2012 నుంచి 2015 వరకు చిత్తూరు జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శిగా, 2016 నుంచి 2020 మధ్య బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా 2020 నుంచి 2022 మధ్య రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం జిల్లా ప్రధాన కార్యదర్శిగా 2022 నుంచి 2025 మధ్యకాలంలో అన్నమయ్యజిల్లా ఉపాధ్యక్షుడిగా 2025 సంవత్సరంలో అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పదవులను అధిరోహించారు. తన రాజకీయ ప్రయాణంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పార్టీ కోసం తన నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ కార్యకర్తల కోసం ముందుండి పోరాటం చేశారు. పార్టీ ఎదుగుదలకు శ్రమిస్తూ ముందుకు వెళ్లడం, సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకపోయినా ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అయినా బిజెపిలో నమ్మిన సిద్ధాంతం నమ్మిన పార్టీ నేడు తన పనిని గుర్తించి నూతన అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా నియమితులు కావడం మరింత బాధ్యత పెరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీలో కష్టపడే కార్యకర్తలను గుర్తించి తగిన ప్రాధాన్యత తగిన ఇవ్వడంలో అధిష్టానంపై నమ్మకం. అందుకు జిల్లా అధ్యక్షుడు నియామకమే ప్రధాన నిదర్శనమని తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మధుకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కష్టపడే కార్యకర్తలకే ప్రాధాన్యత సంతరించుకునే విధంగా త్వరలో పూర్తిస్థాయి కమిటీ కూడా నియమిస్తామని వెల్లడించారు. జిల్లా అధ్యక్షుడిగా పులి నరేంద్ర నియామకంపై మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు, రాయచోటి నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

మిట్స్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ క్యాట్ ఫలితాలు విడుదల

మదనపల్లె (తెలుగోడు), ఏప్రిల్ 15 :

అన్నమయ్య జిల్లా అంగళ్ళు సమీపంలో వెలసిన మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఇంజనీరింగ్ ప్రదేశాలకు నిర్వహించిన మిట్స్ యూనివర్సిటీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలను శుక్రవారం యూనివర్సిటీ ప్రో ఛాన్స్‌లర్ నాదెళ్ల ద్వారకానాథ్ ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ సి. యువరాజ్, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్, డైరెక్టర్ అడ్మిషన్స్ డాక్టర్ దీపాంకర్ రాయ్, సి.ఓ.ఈ డాక్టర్ సాయి కుమార్, సి.టి.ఓ సనత్ హెగ్డే, సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మారుతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెళ్ల ద్వారకానాథ్ మాట్లాడుతూ మే 3 నుంచి 9 వరకు క్యాట్ (కామన్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షలు సుమారు 13 సెంటర్లలో నిర్వహించగా, సుమారు 5000 మందికి పైగా విద్యార్థులు ఈ సెట్‌ను రాసినట్లు ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ తరుపున టాప్ 20 ర్యాంకర్లకు.. మెరిట్ స్కాలర్షిప్‌లు అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ పరీక్షలో మదనపల్లెకు చెందిన పఠాన్ జుల్ఫికర్ ఖాన్ మొదటి ర్యాంక్ సాధించినట్లు ఆయన అన్నారు. పెదకాము రిషిత రెడ్డి కు రెండవ ర్యాంక్, నాసన్న గారి రామ్ చరణ్ రెడ్డి కు మూడవ ర్యాంక్, వాల్మీకి ఋషిక్ కు నాలగవ ర్యాంక్ పొందినట్లు ఆయన అన్నారు. ఎస్.ఎండీ. మోయిన్ కు ఐదో ర్యాంక్, పూటక హర్ష నందన్ కు ఆరవ ర్యాంక్, హెచ్.రవళికకు ఏడవ ర్యాంక్, నల్లజాల రవిచంద్ర నాయుడు కు ఎనిమిదవ ర్యాంక్, గొర్లప్పగారి హాసిని కు తొమ్మిదవ ర్యాంక్, వేమల యతీష్ కు పదవ ర్యాంక్ లభించినట్లు ఆయన అన్నారు. కమ్ములూరి తబసుమ్, నవదీప్ తేజ, వి మహాలక్ష్మి, జయవర్ధన్ జె యెన్, కొండా భాను తేజ, విరూపాక్షి తేజస్విని, షేక్ సమీనా, కేసర్ల మురారి, షేక్ మహమ్మద్ జుబేర్, మరియు ఫసీహా ఫాతిమా పరికీ సయ్యద్ లు వరుసగా 11వ ర్యాంక్ నుంచి 20వ ర్యాంక్ వరకు నిలిచినట్లు ఆయన అన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సుల్లేర్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ యూనివర్సిటీ సెట్ రాసి టాప్‌లో నిలిచిన టాప్ 20 విద్యార్థులకు మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థి కి 100 శాతం ఫీజు స్కాలర్షిప్ నాలుగు సంవత్సరాలు అందజేస్తామని, ర్యాంక్ 2 నుంచి 5 వరకు విద్యార్థులకు 75% శాతం, ర్యాంక్ 6 నుంచి 10 వరకు విద్యార్థులకు 50% శాతం మరియు ర్యాంక్ 11 నుంచి 20 వరకు విద్యార్థులకు 25% శాతం ఫీజు స్కాలర్షిప్ లు అందజేయనున్నట్లు ఆయన అన్నారు. మిట్స్ సెట్ రాసిన విద్యార్థులకు త్వరలోనే కౌన్సిలింగ్ జరుగుతుందని ఆయన అన్నారు. టాప్‌లో నిలిచిన విద్యార్థులను యూనివర్సిటీ ఫౌండర్ అండ్ చాన్సలర్ డాక్టర్ యెన్. విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్, రియాజ్ అలీ పాల్గొన్నారు.

మిట్స్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ ప్రవేశాల ఫలితాలు విడుదల చేస్తున్న ప్రో ఛాన్స్‌లర్, వైస్ ఛాన్స్‌లర్లు

పఠాన్ జుల్ఫికర్ ఖాన్ మొదటి ర్యాంకర్ | రిషిత రెడ్డి రెండవ ర్యాంకర్ | రామ్‌చరణ్‌రెడ్డి మూడవ ర్యాంకర్

ప్రతి ఒక్క కార్యకర్తలో స్ఫూర్తి నింపిన లోకేష్ పర్యటన

ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం రూరల్ (తెలుగోడు), మే 15 :

తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ గారి పర్యటన ప్రతి ఒక్క కార్యకర్తలో స్ఫూర్తి నింపిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గురువారం జరిగిన నారా లోకేష్ గారి పర్యటన విజయవంతం కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. పర్యటన విజయవంతమైన నేపథ్యంలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. నాలుగు రోజులపాటు శ్రమించి ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు చేశామని.. ఎక్కడ ఏ చిన్న ఇబ్బంది లేకుండా కార్యక్రమం దిగ్విజయంగా సాగిందన్నారు. ఆర్డిటికి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ విషయంలో నారా లోకేష్ గారు స్పందించిన తీరు అమోఘమన్నారు. ఆయన కృషి వల్లనే ఆర్డిటికి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ అయిందన్నారు. అనంతపురం నగరంలో పార్టీ శ్రేణులంతా నారా లోకేష్ గారికి ఘన స్వాగతం పలికారన్నారు. దీని పట్ల ఆయన కూడా చాలా సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి, పత్రికా ప్రతినిధులకు, పోలీసు అధికారులు, సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ గారు చేసిన ప్రసంగం కూడా ప్రతి ఒక్కరిని చాలా ఆకట్టుకుందన్నారు. ప్రతి కార్యకర్తలు ఒక ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని నింపిందన్నారు. భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేసేలా స్ఫూర్తినిచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ గారి నాయకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా మారుతుందని... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు విజయం సాధించి చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

విదేశీ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దాసరి నాగార్జున.

మదనపల్లె (తెలుగోడు), ఏప్రిల్ 15 :

అన్నమయ్య జిల్లాకు చెందిన యువతకు విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో "జపాన్ జాబ్ ఆపర్చునిటీ ప్రోగ్రామ్" నిర్వహించబడుతున్నదని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దాసరి నాగార్జున గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అభ్యర్థులకు జపనీస్ భాషా శిక్షణ, జపాన్ సంస్కృతి మరియు ఉద్యోగ నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ అందించబడుతుంది. శిక్షణ అనంతరం జపాన్‌లోని ప్రముఖ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించ బడతాయి. ఈ శిక్షణ కార్యక్రమం శ్రీ సిటీలో 6 నుండి 8 నెలల పాటు నిర్వహించబడుతుంది. జపనీస్ భాషలో చీ5 నుండి చీ4 స్థాయి వరకు శిక్షణతో పాటు ఇంటర్వ్యూ ప్రిపరేషన్, డొమైన్ స్కిల్స్, ప్లేస్‌మెంట్ సపోర్ట్ కూడా అందించబడుతుంది. వయస్సు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండి, కనీస విద్యార్హత 10వ తరగతి / ఇంటర్ / ఐటిఐ / డిప్లొమా / డిగ్రీ , శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్న వారు జపాన్‌లో ఉద్యోగం చేయాలనే ఆసక్తి కలిగి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తయారీ, కేర్ గివింగ్, కన్‌స్ట్రక్షన్, హాస్పిటాలిటీ, ఆటోమొబైల్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు సుమారు రూ.1,03,996 నుండి రూ.1,45,000 వరకు వేతనం పొందే అవకాశం ఉందన్నారు. శిక్షణ అంతర్జాతీయ ప్లేస్‌మెంట్‌కు సంబంధించిన మొత్తం వ్యయం సుమారు రూ.2,00,000 కాగా, అవసరమైన అభ్యర్థులకు విద్యా రుణ సౌకర్యం కూడా కల్పించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే నమోదు చేసుకోవాలని, పరిమిత సీట్లు మాత్రమే ఉన్నందున త్వరగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కోసం: https://naipunyam.ap.gov.in/user-registration?pageRprogram-registration మరిన్ని వివరాలకు అన్నమయ్య జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దాసరి నాగార్జున వెల్లడించారు.

ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రంగారావు మృతి

అధికార లాంఛనాలతో అంత్యక్రియలు..
అశ్రునయనాలతో తుది వీడ్కోలు.
హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి అండ..
అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ..

మదనపల్లె (తెలుగోడు), ఏప్రిల్ 15 :

అన్నమయ్య జిల్లా పోలీస్ యంత్రాంగంలో విషాదం నెలకొంది. జిల్లా ఏఆర్ (ఆర్మ్‌డ్ రిజర్వ్) విభాగంలో హెడ్ కానిస్టేబుల్ 3571 గా విధులు నిర్వహిస్తున్న ఎం.రంగారావు (52) అనారోగ్యంతో గురువారం రాత్రి కర్నూలులో కన్నుమూశారు. విధి నిర్వహణలో నిబద్ధత గల హెడ్ కానిస్టేబుల్‌గా పేరు తెచ్చుకున్న ఆయన అకాల మరణం పట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

కర్నూలులో అంతిమయాత్ర..

కర్నూలు నగరంలోని సీతారాం నగర్ నివాసంలో ఉంచిన రంగారావు పార్థివ దేహాన్ని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ (వెల్ఫేర్) ఎం.రవికుమార్ సందర్శించారు. పోలీస్ శాఖ తరపున పూలమాలలు వేసి నివాళులర్పించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక స్మశానవాటికలో పోలీస్ అధికారులు, సిబ్బంది, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి. కర్నూలు రిజర్వ్ పోలీసులు గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి గన్ సెల్యూట్‌తో అధికారిక లాంఛనాలతో అంజలి ఘటించారు.

ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ రంగారావు (ఫైల్ ఫోటో)

ఏఆర్ కానిస్టేబుల్ దహన సంస్కారాలకు నగదును భార్యకు అందజేస్తున్న పోలీసులు

34 ఏళ్ల విశిష్ట సేవలు..

1992లో కర్నూలు 2వ బెటాలియన్‌లో ఏపీఎస్పీ కానిస్టేబుల్‌గా రంగారావు తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం కడప జిల్లా భాకరాపేట 11వ బెటాలియన్‌కు, ఆపై ఏఆర్ కన్వర్షన్‌తో చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు. అక్కడే ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది, జిల్లా పునర్విభజన తర్వాత అన్నమయ్య జిల్లాలో విధుల్లో చేరారు. మూడు దశాబ్దాలకు పైగా నిరంతర సేవలు అందిస్తూ ఉన్నతాధికారుల మన్ననలు పొందారు.

ఎస్పీ సంతాపం..

రంగారావు మృతి పట్ల అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఒక అనుభవజ్ఞుడైన హెడ్ కానిస్టేబుల్‌ను కోల్పోవడం బాధాకరమన్నారు. "రంగారావు మరణం పోలీస్ శాఖకు తీరని లోటు. వారి కుటుంబానికి పోలీసు శాఖ అన్ని విధాలా అండగా ఉంటుంది. అందాల్సిన ప్రయోజనాలన్నీ త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటాం" అని ఎస్పీ పేర్కొన్నారు.

ఆర్థిక సాయం అందజేత..

మృతుని భార్య చంద్రకళ, ఇద్దరు కుమార్తెలు, కుమారుడిని రిజర్వ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ పరామర్శించారు. ఎస్పీ సూచన మేరకు తక్షణ సహాయంగా 'దహన సంస్కారాల' నిమిత్తం లక్ష రూపాయల నగదును మృతిని భార్య చంద్రకళ గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది సహచరుడికి ఘన నివాళులర్పించారు.

ఏఆర్ కానిస్టేబుల్ రంగారావు పార్థివదేహానికి అధికారిక లాంచనాలతో గౌరవ వందనం చేస్తున్న పోలీసులు

టీడీపీ సెంట్రల్ ఆఫీస్‌లో మహానాడు నిర్వహణ

'ఆయిల్ క్రైసిస్', పొదుపు చర్యల్లో భాగంగా హైబ్రిడ్ మోడ్‌లో మహానాడు..
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు ...

మంగళగిరి (తెలుగోడు), మే 15 :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఈ నెల 27, 28 తేదీల్లో జరగబోయే పసుపు పండుగ మహానాడు ఈసారి హైబ్రిడ్ మోడ్‌లో జరపాలని పార్టీ నిర్ణయించింది. పశ్చిమాసియా యుద్ధం, ప్రస్తుతం దేశంలో ఉన్న 'ఆయిల్ క్రైసిస్' (చమురు సంక్షోభం) ప్రభావం దృష్ట్యా బాధ్యతగా వ్యవహరించాలని జాతీయ అధ్యక్షులు భావించారు. పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో ఈ నెల 27, 28 తేదీన హైబ్రిడ్ మోడ్ లో జరిగే మహానాడులో పొలిట్ బ్యూరో సభ్యులు, స్టేట్ బాడీ సభ్యులు పాల్గొంటారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1848 క్లస్టర్ల వద్ద స్క్రీన్లు ఏర్పాటు చేస్తాం. ఒక్కో క్లస్టర్ దగ్గర సుమారు 500 మంది కార్యకర్తలు వీక్షించేలా ఏర్పాట్లు ఉంటాయి. మే 18, 19, 20 తేదీల్లో జరగాల్సిన మినీ మహానాడులు, 23, 24 తేదీల్లోని పార్లమెంట్ స్థాయి మహానాడులను రద్దు చేస్తున్నామని, పొదుపు చర్యల్లో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ స్వాగతించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు అన్నారు.

మంత్రి లోకేష్‌కు వినతిపత్రం అందిస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు జశ్వంత్ వ్యాస్

రాష్ట్ర సేవికా సమితి పథ సంచలన్

అనంతపురం రూరల్ (తెలుగోడు), మే 15 :

అనంతపురం నగరంలో రాష్ట్ర సేవికా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాంత ప్రవేశ్ శిక్షా వర్గ సందర్భంగా నిర్వహించిన "పథ సంచలన్" ఆకట్టుకుంది. సంప్రదాయ క్రమశిక్షణ, దేశభక్తి భావాలు, సాంస్కృతిక చైతన్యాన్ని ప్రతిబింబిస్తూ జరిగిన ఈ పథ సంచలన్ నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. నగరంలోని లేడీస్ క్లబ్ ప్రాంగణం వద్ద ప్రారంభమైన పథ సంచలన్ టవర్ క్లాక్, డీసీమ్స్ రోడ్డు, శ్రీకంఠం సర్కిల్, సప్తగిరి సర్కిల్, ధర్మవరం రోడ్ సర్కిల్ మీదుగా శోభాయమానంగా కొనసాగింది. సంపూర్ణ గణవేషంలో పాల్గొన్న సేవికలు క్రమశిక్షణతో అడుగులు వేస్తూ భారతీయ సంస్కృతి, సేవా భావం, సంఘటిత శక్తిని ప్రతిఫలింపజేశారు. మార్గమంతా నగర ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పథ సంచలన్‌కు హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు. అనేక ప్రాంతాల్లో మహిళలు, యువతులు, భక్తులు పుష్పవృష్టి చేసి సేవికలను అభినందించారు. భారతమాత కీ జై, వందే మాతరం నినాదాలతో ప్రాంతమంతా దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా రాష్ట్ర సేవికా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, మహిళల్లో దేశభక్తి, సేవా తత్వం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే శిక్షా వర్గాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని, సంస్కృతి పరిరక్షణలో సేవికలు కీలక బాధ్యత నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. పథ సంచలన్‌ను తిలకించిన వివిధ వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సేవికల క్రమశిక్షణ, సమన్వయాన్ని ప్రశంసించారు.

పథ సంచలన్ నిర్వహిస్తున్న రాష్ట్ర సేవికా సమితి సభ్యులు

నగరంలో పథ సంచలన్ నిర్వహిస్తున్న రాష్ట్ర సేవికా సమితి సభ్యులు

రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు

అమరావతి (తెలుగోడు), మే 15 :

రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొంటున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఓ వైపు ఎండ తీవ్రత, మరోవైపు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో 43.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని తెలిపారు. అలాగే 28 జిల్లాలకు గాను 19 జిల్లాల పరిధిలోని 72 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్లు ఆయన వెల్లడించారు.

శనివారం విజయనగరం, మన్యం, పోలవరం, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల్లో 40-42 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైందుకు అవకాశం ఉందన్నారు. ఆదివారం 19 మండలాల్లో తీవ్ర వడగాలులు, 30 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు.

మరోవైపు నైరుతి, పశ్చిమమధ్య బంగాళాఖాతంలోని బలపడిన అల్పపీడనంకు అనుబంధంగా ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని ఏపీఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో శనివారం మన్యం, అల్లూరి, పోలవరం, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, పల్నాడు, మార్కాపురం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప జిల్లాల పరిధిలో కొన్నిచోట్ల మేఘావృతమైన వాతావరణం, మరికొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. శుక్రవారం ప్రకాశం(జి) కొప్పెరపాడులో 43.8 డిగ్రీలు, నంద్యాల(జి) కొత్తపల్లె, ఎన్టీఆర్(జి) తొర్రగుడిపాడులో 42.7 డిగ్రీలు, పల్నాడు(జి) గండిగనుమలలో 42.6 డిగ్రీలు, అనంతపురం(జి) రాయదుర్గం, కర్నూలు (జి) నగరడోనలో 42.2 డిగ్రీలు, కృష్ణా(జి) ఉయ్యూరులో 42.1 డిగ్రీలు, మార్కాపురం(జి) అర్ధవీడులో 42 డిగ్రీలు, మన్యం(జి) మక్కువ, వైఎస్సార్ కడప(జి) జమ్మలమడుగులో 41.8 డిగ్రీలు, బాపట్ల(జి) చీరాల, పశ్చిమగోదావరి(జి) తాడేపల్లిలో 41.7 డిగ్రీలు, విజయనగరం(జి) మెంటాడలో41.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.

వ్యాస జయంతిని అధికారికంగా నిర్వహించాలి

మంత్రి లోకేష్‌కు వినతిపత్రం..
బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు జశ్వంత్ వ్యాస్..

అనంతపురం రూరల్ (తెలుగోడు), మే 15 :

వ్యాస జయంతిని అధికారికంగా నిర్వహించాలని, ఆ రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని, అనంతపురంలో వేదవ్యాస మహర్షి విగ్రహం ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు జశ్వంత్ వ్యాస్ కోరారు. ఈ మేరకు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కి వినతిపత్రం అందించారు. భారతీయ సంస్కృతి, వేద సంప్రదాయాలకు ఆద్యుడైన మహర్షి వేదవ్యాసుడు ప్రపంచానికి మహాభారతం, భాగవతం, వేదాలు వంటి మహోన్నత గ్రంథాలను అందించిన మహనీయుడు. భారతీయ ఆధ్యాత్మికత, ధర్మ పరిరక్షణలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవని ఆయన పేర్కొన్నారు. నేపథ్యంలో అనంతపురం నగరంలో మహర్షి వేదవ్యాసుల వారి భవ్య విగ్రహాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం జరిగే వ్యాస జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, ఆ రోజు ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఇలా చేయడం ద్వారా భారతీయ సంస్కృతి, వేద పరంపర పట్ల యువతలో అవగాహన పెంపొందడమే కాకుండా, మహర్షి వ్యాసుల గొప్పతనం తరతరాలకు చేరుతుందన్నారు.

ఎట్టకేలకు థియేటర్లలోకి కురుప్పు

తమిళ స్టార్ హీరో సూర్య నటించిన భారీ చిత్రం 'కరుప్పు' విడుదలకు ఎట్టకేలకు అడ్డంకులు తొలగాయి. గత కొన్ని రోజులుగా ఈ సినిమా విడుదలపై నెలకొన్న అనిశ్చితి అభిమానులను, నిర్మాతలను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అయితే అన్ని సమస్యలు సద్దుమణగడంతో సినిమా ప్రపంచవ్యాప్తంగా మే 15, శుక్రవారం థియేటర్లలో సందడి చేసింది. తెలుగులో ఈ సినిమా 'వీరభద్రుడు' పేరుతో విడుదల అవుతోంది. సినిమా విడుదల సందర్భంగా సూర్య అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డియర్ ఆల్.. మాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఈరోజు నుంచి 'కరుప్పు', 'వీరభద్రుడు' థియేటర్లలో విడుదల అవుతున్నాయి' అంటూ ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ సందేశం అభిమానుల్లో ఆనందాన్ని నింపుతోంది. మొదట ఈ చిత్రాన్ని మే 14న విడుదల చేయాలని భావించినప్పటికీ, చివరి నిమిషంలో కొన్ని కారణాలతో విడుదల వాయిదా పడింది. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ప్రేక్షకులకు క్షమాపణలు తెలిపింది. కొన్ని ప్రయాణాలు కాలాన్ని మాత్రమే కాదు.. మనసును కూడా పరీక్షిస్తాయి. సినిమా కోసం ఎదురుచూసిన ప్రతి ఒక్కరికీ మేము క్షమాపణలు చెబుతున్నాం. విడుదలలో జరిగిన ఆలస్యం మమ్మల్ని కూడా బాధించింది. అయినప్పటికీ మాపై మీరు చూపించిన నమ్మకం, ప్రేమ మాకు ఎంతో బలం ఇచ్చాయి అంటూ నిర్మాణ సంస్థ భావోద్వేగ ప్రకటన విడుదల చేసింది. అలాగే 'కరుప్పు' కేవలం తమ సినిమా మాత్రమే కాదని, ప్రేక్షకులందరి కథ అని పేర్కొంది. ఎన్నో కష్టాలు, నిద్రలేని రాత్రుల తర్వాత ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నామని తెలిపింది. తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో విడుదల ఆగిపోయిన సమయంలో ముంబై, పుణెలోని కొన్ని థియేటర్లలో సినిమా ప్రదర్శన జరిగినట్లు సమాచారం రావడంతో నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సినిమా పైరసీకి గురయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. సూర్య సరసన త్రిష హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించారు. సంగీతాన్ని సాయి అభ్యంకర్ అందించారు.

పెద్ది ప్రమోషన్లలో కొత్త ఎమోషన్

రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, చిత్ర యూనిట్ ప్రమోషన్ల స్పీడ్ పెంచింది. సినిమాపై హైప్ క్రియేట్ చేసేందుకు సరికొత్తగా ప్లాన్ చేస్తోంది. తాజాగా హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు ప్రచారంలో భాగంగా ఒక ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అయితే ఇది మామూలు ఇంటర్వ్యూలా కాకుండా, రామ్ చరణ్ స్వయంగా కారు డ్రైవ్ చేస్తూ బుచ్చిబాబును ఒక షికారుకి తీసుకెళ్లారు. ప్రయాణంలోనే వీరిద్దరూ సినిమా ముచ్చట్లను పంచుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ.. సినిమా పనులతో ఇంత బిజీగా ఉన్నప్పటికీ, నన్ను ఇలా లాంగ్ డ్రైవ్‌కు తీసుకువచ్చినందుకు థాంక్యూ చరణ్ సార్ అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు. దానికి చరణ్ స్పందిస్తూ.. 'అదంతా సరే కానీ, మన 'పెద్ది' సినిమా ఎప్పుడు వస్తుందో ప్రేక్షకులకు కచ్చితంగా చెప్పు' అని నవ్వుతూ అడిగారు. దీంతో వీరిద్దరూ కలిసి జూన్ 4న 'పెద్ది' సినిమా థియేటర్లలోకి వస్తోందని అధికారికంగా ప్రకటించారు. భారీ అంచనాలతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులందరూ థియేటర్లలో చూసి ఎంజాయ్ చేయాలని రామ్ చరణ్, బుచ్చిబాబు కోరారు

మెగాఫోన్ పట్టిన రాం

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన అభిమానులకు అదిరిపోయే బర్త్ డే సర్ప్రైజ్ ఇచ్చారు. ఇన్నాళ్లూ తన నటనతో, డ్యాన్స్‌తో వెండితెరపై మ్యాజిక్ చేసిన రామ్, ఇప్పుడు సరికొత్త అవతారంలోకి మారబోతున్నారు. తన 23వ చిత్రం ద్వారా రామ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. ఈ వార్త ఇప్పుడు ఫిల్మ్ నగర్ వర్గాల్లో సంచలనంగా మారింది. ఎవరూ ఊహించని విధంగా ఒక ఉత్కంఠభరితమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌తో రామ్ తన దర్శకత్వ ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'వీర' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ అత్యంత ఆసక్తికరంగా ఉంది. 'ది స్టోరీ ఆఫ్ ఏ లోన్ వోల్ఫ్' అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ పోస్టర్ చూస్తుంటే, రామ్ ఒక ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారని స్పష్టమవుతోంది. ఈ సినిమా కోసం రామ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన సొంత నిర్మాణ సంస్థ అయిన 'స్రవంతి మూవీస్' ఉండగానే, ప్రత్యేకంగా 'రాపో సినిమాటిక్స్' అనే కొత్త ప్రొడక్షన్ హౌస్‌ను ప్రారంభించారు. తన కలల ప్రాజెక్ట్‌ను రామ్ సోదరుడు కృష్ణ పోతినేని ఈ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకం గా నిర్మించనున్నారు. దర్శకుడిగా తన నిర్ణయం గురించి రామ్ స్పందిస్తూ.. 'ఇన్నాళ్లు వాళ్ల కథల్లో నా ముఖం చూశారు.. ఈ కథలో నా గొంతు వింటారు' అంటూ పవర్ ఫుల్ కోట్‌ను షేర్ చేశారు. తనలోని మరో కోణాన్ని ఆవిష్కరించేందుకు రామ్ పూర్తి స్థాయిలో సిద్ధమైనట్లు ఈ మాటలు చెబుతున్నాయి. భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.

పల్లెటూరి ప్రేమకథ దూరదర్శిని

ప్రస్తుత కాలంలో సినిమా విజయాన్ని బడ్జెట్ నిర్ణయించడం లేదు, కేవలం కంటెంట్ మాత్రమే శాసిస్తోంది. బలమైన కథాంశంతో వస్తున్న చిన్న చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తూ సంచలనం సృష్టిస్తున్నాయి. సరిగ్గా అదే బాటలో, కేవలం కథనే నమ్ముకుని ఈ వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'దూరదర్శిని'. టైటిల్‌తోనే సగటు ప్రేక్షకుడిలో పాత జ్ఞాపకాలను తట్టిలేపిన ఈ సినిమా, థియేటర్లలో సందడి చేస్తోంది. చిత్ర కథ మట్టపర్రు అనే పచ్చని పల్లెటూరి చుట్టూ తిరుగుతుంది. ఊరిలో కుల రాజకీయాలు, అంతరాలు ఉన్నప్పటికీ.. హరి (సువీక్షిత్), వాణి (గీతికా రతన్) చిన్నప్పటి నుండి ఒకరినొకరు ఇష్టపడతారు. ప్రతి శుక్రవారం దూరదర్శినిలో వచ్చే చిత్రలహరిని చూడటానికి వెళ్లే క్రమంలో వీరి మధ్య ప్రేమ చిగురిస్తుంది. అయితే, ఊరిలో పలుకుబడి ఉన్న వ్యక్తి, వాణి అన్నయ్య అయిన పరశురామ్‌తో హరికి గొడవ జరగడంతో వీరి ప్రేమాయణం మలుపు తిరుగుతుంది. పేదవాడైన హరి, పెత్తందారీ కుటుంబానికి చెందిన వాణిని ఎలా దక్కించుకున్నాడు? వీరి ప్రేమ కథకు కుల సమీకరణాలు ఎలా అడ్డంకిగా మారాయి? అనేదే ఈ సినిమా ఇతివృత్తం. ంర్శకుడు కార్తికేయ 1990ల నాటి గ్రామీణ వాతావరణాన్ని, అప్పటి మనుషుల భావోద్వేగాలను అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించారు. ముఖ్యంగా 'దూరదర్శిని' అనేది కేవలం టైటిల్ మాత్రమే కాకుండా, కథలో ఒక కీలక పాత్రలా సాగుతుంది. ప్రథమార్థంలో హీరో హీరోయిన్ల మధ్య సాగే సన్నివేశాలు నెమ్మదిగా సాగినప్పటికీ, పల్లెటూరి అందాలు, అల్లరి చిల్లర కామెడీ ప్రేక్షకులను అలరిస్తాయి. విరామ సమయానికి కథలో వేగం పుంజుకుంటుంది. ద్వితీయార్థంలో కుల వివక్ష వల్ల కలిగే పరిణామాలు, భావోద్వేగపూరితమైన సన్నివేశాలు సినిమాను నిలబెట్టాయి. ÷–లక్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది.నూతన నటీనటులైన సువీక్షిత్, గీతికలు తమ నటనతో ఆకట్టుకున్నారు. తొలి చిత్రమే అయినా ఎంతో పరిణతితో నటించి పాత్రలకు ప్రాణం పోశారు. ఇక హీరో స్నేహితులుగా నటించిన భద్ర, బలరామ్ గ్యాంగ్ పండించిన కామెడీ అక్కడక్కడా నవ్వులు పూయిస్తుంది. విలనిజం పండించిన పరశురాం తన గంభీరమైన నటనతో మెప్పించారు.



పర్సెంటేజీ విధానంపై 15మందితో కమిటీ

సింగిల్ స్క్రీన్ థియేటర్ యాజమాన్యాలు, నిర్మాతలకీ మధ్య సినిమాల ప్రదర్శనల విషయంలో వివాదం నెలకొన్న క్రమంలో ఓ అంగీకారానికి వచ్చారు. దీనిపై వాణిజ్య మండలి అధ్యక్షుడు డి.సురేశ్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం థియేటర్ యాజమాన్యాలు, నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. పర్సంటేజీ విధానంపై కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. 15 మందితో కమిటీ వేయనున్నట్లు వెల్లడించింది. ఈ కమిటీ రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. దీనిపై సి.కల్యాణ్ మాట్లాడుతూ.. రెండు నెలల్లో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. సినిమాల విడుదలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టంచేశారు. కమిటీలో ఐదుగురు నిర్మాతలు, ఐదుగురు ఎగ్జిబిటర్లు, ఐదుగురు డిస్ట్రిబ్యూటర్లు ఉంటారని ఆయన తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో నిర్మాతలు అల్లు అరవింద్, చదలవాడ శ్రీనివాసరావు, సుప్రియ యార్లగడ్డ, రవి కిషోర్, మైత్రీ రవి, సి.కల్యాణ్, దిల్ రాజు, రాధా మోహన్, చెరుకూరి సుధాకర్, భోగవల్లి బాపినీడు, సాహు గారపాటి, సతీష్ కిలారు, నాగవంశీ, ఎస్ కె ఎన్, రాజేష్ దండా, ధీరజ్ మొగిలినేని దాదాపు 50 మంది నిర్మాతలు పాల్గొన్నారు. ఎగ్జిబిటర్స్ తరపున విజయేందర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు హాజరయ్యారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.